సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక
సంపుటి: 17 | సంచిక: 107
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | బుధవారం 15 ఏప్రిల్ 2026
Published from Hyderabad, Vijayawada.



## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

- చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి
- అంబేడ్కర్‌కు ప్రధాని నరేంద్ర మోడీ నివాళులు
- దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్14(సాక్ష్యం):** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాస మిగతా 3 లో..



## బీహార్ సీఎం పదవికి నితీశ్ రాజీనామా

కొత్త సీఎంగా బీజేపీ నేత సమ్రాట్ చౌధరీ ఎంపిక

**పాట్నా,ఏప్రిల్14(సాక్ష్యం):** బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు మిగతా 2 లో..



## జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

ఇకనుంచి భారీగా జరిమానా విధింపు
నేటినుంచే అమల్లోకి వచ్చిన నిబంధన

**న్యూఢిల్లీ,ఏప్రిల్14(సాక్ష్యం):** జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఓవర్‌లోడ్‌తో వెళ్లే మిగతా 2 లో..



## తెలంగాణ రాష్ట్రంలో మండుతున్న ఎండలు


పలుచోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. దాంతో జనం ఇళ్ల నుంచి బయటకు మిగతా 2 లో..



# జలసంధిలో టెన్షన్

- హర్మూజ్ జలసంధి వద్ద టెన్షన్ టెన్షన్
- 15 యుద్ధనౌకలను మోహరించిన అమెరికా
- పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధ మేఘాలు
- పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు
- ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ



**న్యూఢిల్లీ,ఏప్రిల్14(సాక్ష్యం):** ఇరాన్ ఓడరేవులు, తీర ప్రాంతాలను దిగ్బంధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించిన నేపథ్యంలో యూఎస్ సైన్యం రంగంలోకి దిగింది. ఇరాన్ ఓడరేవుల నుంచి ఒక్క నౌకను బయటకు రానీయకుండా, మరో నౌకను ఇరాన్ తీర ప్రాంతంలోకి పోనీయకుండా అడ్డుకునేందుకు అమెరికా పశ్చిమాసియా జలాల్లో అత్యంత శక్తిమంతమైన యుద్ధ నౌకలను మోహరించింది. ఈ ఆపరేషన్‌లో 15 అధునాతన యుద్ధనౌకలను మోహరించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా ప్రకటించింది. అమెరికా చర్యలతో హర్మూజ్ జలసంధిలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇరాన్ అడ్డుకునేందుకు అమెరికా త్రిముఖ వ్యూహంతో ముందుకెళ్తోంది. సముద్ర జలాల్లో ఉండి గాలిలో, నేలపై, సముద్ర మార్గంలో ఇలా అన్ని విధాల దాడులను తిప్పికొట్టి, ఇరాన్‌ను దెబ్బకొట్టేందుకు అమెరికా 15 అత్యంత శక్తిమంతమైన యుద్ధ నౌకలను మోహరించింది. ఇరాన్‌ను అన్ని వైపులా అడ్డుకునే సామర్థ్యం వీటి సొంతం. అమెరికా మోహరించిన వాటిలో యూఎస్ఎస్ అబ్రహం లింకన్, డిస్ట్రాయర్ నౌకా దళం, ట్రిపోలీ యాంఫిబియస్ గ్రూప్ ఉన్నాయి. అమెరికా చాలా ప్రతిష్టాత్మకంగా భావించే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ యుద్ధ నౌక గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ యుద్ధ నౌక ఇప్పుడు ఇరాన్‌ను అడ్డుకోవడంలో కీలకంగా వ్యవహరించనుంది. దీనిపై ఉండే వందలాది యుద్ధ విమానాలు క్షణాల్లో ఇరాన్ లక్ష్యాలను ఛేదించగలవు. అలాగే, మిగతా 2 లో..

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం..

# చేయొద్దు

**మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు**

- మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి
- డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి
- ప్రధాని మోడీకి సీఎం రేవంత్ బహిరంగ లేఖ



**హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):** మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు మిగతా 2 లో..

## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):** దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మిగతా 2 లో..

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

- లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా
- ఇందిర, రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఏప్రిల్14(సాక్ష్యం):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు మిగతా 3 లో..

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కేటీఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పీసీసీ చీఫ్



**ఖమ్మం,ఏప్రిల్14(సాక్ష్యం):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర మిగతా 3 లో..

**మహిళా బిల్లు, డిలిమిటేషన్‌పై 16న చర్చ**

బిల్లుపై ఎంపిలకు సమాచారం

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత

# కేసీఆర్‌దే

**గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది**

**అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నేత కేటీఆర్**

- భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి
- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం):** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. మిగతా 3 లో..

# సంపాదకీయం

## యుద్ధోన్మాద మత్తు దిగితేనే.. ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హర్మ్యూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హర్మ్యూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హార్మ్యూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మ్యూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# జలసంధిలో టెన్షన్

మొదటిపేజీ తరువాయి..

11 డిస్ట్రాయర్ నౌకలను అమెరికా ఇరాన్ జలాల్లో మోహరించింది. వీటిలో యూఎస్ఎస్ బైన్‌బ్రిడ్జ్, యూఎస్ఎస్ థామస్ హడ్నర్, యూఎస్ఎస్ జాన్ ఫిన్, యూఎస్ఎస్ మైఖేల్ మర్ఫీ, యూఎస్ఎస్ మిట్చర్ వంటివి ఉన్నాయి. ఈ నౌకలు శత్రు క్షిపణులను అడ్డుకోవడం, సముద్రపు



దాడులను తిప్పికొట్టడంలో చాలా చురుగ్గా వ్యవహరిస్తాయి. యూఎస్ఎస్ ట్రిపోలీ, యూఎస్ఎస్ న్యూ ఓర్లీన్స్, యూఎస్ఎస్ రష్‌మోర్ నౌకలతో కూడిన ఈ బృందం సముద్రం నుంచి భూమిపైకి దాడులు చేయగల మెరైన్ దళాలు ఇందులో ఉంటాయి. మొత్తం ఇరాన్ తీర ప్రాంతాన్ని మొత్తాన్ని తన ఆధీనంలోకి తీసుకునేందుకు అమెరికా తన శక్తినంతా కూడగట్టుకున్నట్లు కనిపిస్తోంది. గతవారం పాకిస్థాన్ వేదికగా ఇరాన్- అమెరికా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు అర్ధాంతరంగా ముగిశాయి. అణు అంశం విషయంలో ఇరాన్ వెనక్కి తగ్గకపోవడంతో అమెరికా వైస్ ప్రెసిడెంట్ పాక్ నుంచి ఉన్నపళంగా యూఎస్ వెళ్లిపోయారు. చర్చలు విఫలమైన మూడు గంటల్లోనే ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఈ దిగ్బంధం ద్వారా ఇరాన్ ఎగుమతులు, దిగుమతులను పూర్తిగా నిలిపివేయడమే లక్ష్యంగా అమెరికా పెట్టుకుంది. ప్రపంచ చమురు మార్కెట్‌లో కీలక పాత్ర పోషించే ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఇది పెద్ద దెబ్బ అవుతుందని అమెరికా భావిస్తోంది. ఇదే అదునుగా సైనిక శక్తిని ప్రదర్శించడం ద్వారా ఇరాన్‌ను లొంగదీసుకోవాలనే ప్రయత్నంలో అమెరికా ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మ్యాజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మ్యాజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు. పశ్చిమాసియా లో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

## బీహార్ సీఎం పదవికి నితీశ్ రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహ్ కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహ్ వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహ్ కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్లు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్లు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం..

# చేయొద్దు



మొదటిపేజీ తరువాయి..

అమలు చేయాలి. పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రోరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ తన లేఖలో మహిళా రిజర్వేషన్లకు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో మహిళా కోటాను తక్షణమే అమలు చేస్తే, దేశమంతా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆందోళనలు వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేపడితే.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియ తాత్కాలికంగా కొన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా బీజేపీకి లాభం చేకూర్చవచ్చని.. కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ డీలిమిటేషన్ విషయంలో కేవలం జనాభా నిష్పత్తి ఆధారిత విధానాన్ని కాకుండా.. ఇతర ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని మోడీని కోరారు.

## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

మొదటిపేజీ తరువాయి..

అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా



యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళు న్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

మొదటిపేజీ తరువాయి..

వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అంటే నేటినుంచే అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం.. వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఫీ ఫోర్త్ అమెండ్‌మెంట్ రూల్స్, 2026ని మోర్త్ నోట్గి÷ చేసింది. 10 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు ఎటువంటి జరిమానా విధించరు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు సాధారణ టోల్ రుసుము కంటే 2 రెట్లు అధికంగా రుసుము వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే సాధారణ టోల్ రుసుము కంటే 4 రెట్లు అధికంగా విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఎ÷-లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి రుసుములూ ఉండవు. రహదారుల భద్రతను పెంపొందించడం, రహదారి మౌలిక సదుపాయాలను రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## తెలంగాణ రాష్ట్రంలో మండుతున్న ఎండలు

మొదటిపేజీ తరువాయి..

రావాలంటే జంకుతున్నారు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు మండుతుండటంతో ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొన్నది. గురువారం నుంచి ఎండలు మరింత తారాెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటలవరకు బయటకు రావద్దని సూచించింది.



## మహిళా బిల్లు, డిలిమిటేషన్‌పై 16న చర్చ

### బిల్లుపై ఎంపిలకు సమాచారం

న్యూఢిల్లీ,ఏప్రిల్14(సాక్ష్యం):

దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న వీటిని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ



ఎంపీలకు సమాచారమిస్తూ.. సంబంధిత ప్రతులను వారికి పంపింది. నూతన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెరగనుండగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలకు పెరిగే అవకాశముంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని సమాచారం. లోక్‌సభలో దీనికి సంబంధించిన బిల్లు ఆమోదం పొందాక కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి, సీట్ల పెంపు పక్రియను పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలుచేసే దిశగా భావిస్తున్నట్టు తెలుస్తోంది.

సాక్ష్యం
రాష్ట్రీయం STATE
హైదరాబాద్
బుధవారం 15 ఏప్రిల్ 2026


## ఉస్మానియాలో అక్రమాలు

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం): ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య మంత్రికి లేఖ రాశానని, అయితే ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. చెన్నైకు చెందిన ప్రైవేట్ సంస్థకు ఆసుపత్రిలో శుభ్రత బాధ్యత అప్పగించారని వివరించారు. అధికారిక రికార్డుల ప్రకారం, ప్రభుత్వం ప్రతి నెలా సుమారు 787 మంది కార్మికులకు చెల్లింపులు చేస్తోందని, వాస్తవంగా విధుల్లో ఉన్న కార్మికులు 400 మందేనని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.

**CHANGE OF NAME**

I, **NUZHAT SAJIDA, D/o. GULAM RASOOL, DOB: 22-04-1966**, H.No: 16-2-216, Abbanikunta, Labour Colony, Warangal - 506002 do hereby declare that I am also called as **THASLIM (Nick Name),** My correct name is **NUZHAT SAJIDA** for all purposes.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

మొదటిపేజీ తరువాయి..

బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా.. అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.



# సమ్మె యోచన విరమించండి

## మా తలుపులు తెరిచే ఉన్నాయి
## ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం): ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు.
తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది.
22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు. డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రా ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేద్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో



నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఘనత
# కేసీఆర్‌దే

మొదటిపేజీ తరువాయి..

అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷–లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేద్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేద్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేద్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేద్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేద్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను దమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేద్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేద్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది.

**పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్**
Piramal Finance
CIN: L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నెం. 601, 6వ అంతస్తు, అమిటి బిల్డింగ్, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070, టెలిఫోన్: +91 22 3802 4000, www.piramalfinance.com

**అనుబంధము 4 రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తం నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)లను కోరడమైనది. కానీ రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రాజానీకమునకు తెలియజేయడమైనది. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8లోని సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) యొక్క పేరు | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | బ్రాంచ్ పేరు: హైదరాబాద్ బ్రాంచ్ **Uni Code: M0070819** **బత్తిని రాజేందర్** **ఆస్తి చిరునామా:** ఇంటి నెం. 18-288 & 18-288/1, వార్డు నెం. 18, శాంతి నగర్, నర్సంపేట్ గ్రామం & మండలం, ప్రాథమిక పాఠశాల దగ్గర, వరంగల్, తెలంగాణ 506132 **నివాస చిరునామా:** 18 288 ఎ, శాంతి నగర్, శాంతి నగర్, నర్సంపేట, ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల, వరంగల్, తెలంగాణ 506132 **కార్యాలయ చిరునామా:** ఓం నమ శివాయ బిల్డింగ్ మెటీరియల్ సప్లయ్, సర్వే నెం. 313, ద్వారకాపేట్ రోడ్, నర్సంపేట, ఎన్ఆర్ఐ వెయిట్ బ్రిడ్జ్ దగ్గర, వరంగల్, తెలంగాణ 506132 **బత్తిని లక్ష్మి** 18 288 ఎ, శాంతి నగర్, శాంతి నగర్, నర్సంపేట ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల, వరంగల్, తెలంగాణ 506132 **బత్తిని వీరమల్లు** 18 288 ఎ, శాంతి నగర్, శాంతి నగర్, నర్సంపేట ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల, వరంగల్ తెలంగాణ 506132 | **షెడ్యూల్-1:** వరంగల్ జిల్లా, నర్సంపేట మం॥ మరియు మున్సిపాలిటీ, నర్సంపేట గ్రా॥ వద్ద 417.00 చ॥గ॥లు లేదా 348.7 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలంతో 18-288/1 గల గృహము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కంచర్ల పరిపూర్ణాచారి ఇల్లు, పడమర: బత్తిని లక్ష్మి ఇల్లు మరియు జీడయ్యపల్లె స్కూల్ గ్రౌండ్, ఉత్తరం: బూర్గు స్వరూప, గట్ల వీరాస్వామి బోనగిరి రామ్మూర్తి ప్లాట్లు, దక్షిణం: జి.పి. రోడ్డు. **షెడ్యూల్-2:** వరంగల్ జిల్లా, నర్సంపేట మం॥ మరియు మున్సిపాలిటీ, నర్సంపేట గ్రా॥ వద్ద 105 చ॥గ॥లు లేదా 87.8 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 18-288 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కంచర్ల పరిపూర్ణాచారి ఇల్లు, పడమర: జీడయ్యపల్లె స్కూల్ గ్రౌండ్ ఉత్తరం: బత్తిని లక్ష్మి ఖాళీ స్థలం, దక్షిణం: జి.పి. రోడ్డు. | 24/జులై/2025 రూ. 40,46,929/- | 13-04-2026 |
| 2 | బ్రాంచ్ పేరు: సికింద్రాబాద్-క్లాక్ టవర్ **Uni Code: HLSA000AFA66** **అరవింద్ అల్వాల** **ఆస్తి చిరునామా:** సర్వే నెం. 590, 591, 592, 593, 595, ప్లాట్ నెం. 108, సాహిత్ కన్‌స్ట్రక్షన్, దేవర్ యాంజల్, హైదరాబాద్-500078, తెలంగాణ. **నివాస చిరునామా:** ఫ్లాట్ నెం. 626, స్టార్‌లైట్ పెవిలియన్ అపార్ట్‌మెంట్, గాంధీ నగర్, ఐడిపిఎల్ చింతల్, కుత్బుల్లాపూర్, బాలానగర్, హైదరాబాద్-500037, తెలంగాణ **కార్యాలయ చిరునామా:** అరవింద్ ఫార్మసీ, మొదటి అంతస్తు, సమీప ప్లాట్ నెం. 117, సర్వే నెం 83, ఇంటి నెం. 2 6 8 1 3, వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, కుత్బుల్లాపూర్, సుచిత్ర రోడ్, కోమోపల్లి, హైదరాబాద్-500067, తెలంగాణ **లక్ష్మీ ప్రియ పల్లపోలు** ఫ్లాట్ నెం. 7, శ్రీ లక్ష్మీ నివాస్ అపార్ట్‌మెంట్స్, విష్ణుపురి కాలనీ, గౌతమి హై స్కూల్, ఆనంద్ బాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500047, తెలంగాణ **కార్యాలయ చిరునామా:** అరవింద్ ఫార్మసీ, మొదటి అంతస్తు, సమీప ప్లాట్ నెం. 117, సర్వే నెం. 83, ఇంటి నెం. 2 6 8 1 3, వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, కుత్బుల్లాపూర్, సుచిత్ర రోడ్, కోమోపల్లి, హైదరాబాద్-500067, తెలంగాణ. | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ (మల్కాజ్‌గిరి) జిల్లా, శామీర్‌పేట మం॥, కొత్తగా ఏర్పడిన తూంకుంట మున్సిపాలిటీ క్రింద, దేవర్యాంజాల్ గ్రా॥ & గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొని ఉన్న సర్వే నెంలు. 590, 591, 592, 593 & 595లలో 500.00 చ॥గ॥లు దానికి సమానమైన 418 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 108 మరియు ఇంటి భాగము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 117, పడమర: 40' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 109, దక్షిణం: ప్లాట్ నెం. 107. | 19/నవంబర్/2025 రూ. 1,80,18,390/- | 13-04-2026 |
| 3 | బ్రాంచ్ పేరు: సికింద్రాబాద్-క్లాక్ టవర్ **Uni Code: HLSA000C4710 & HLSA000C4710IN** **ఇటికెల రేవంత్‌రెడ్డి** **ఆస్తి చిరునామా:** ప్లాట్ నెం. 36, సర్వే నెం. 317 ఎ బి 314 ఎ బి 319 సి 1 319 సి 2, తూప్రాన్, రావెల్లి గ్రా॥, చర్చి దగ్గర, మేడ్చల్, మెదక్, తెలంగాణ, 502336 **నివాస చిరునామా:** 13-137/10, శ్రీనికేతన్ ఎస్ ఎదురుగా, చూల్ మెదక్, శ్రీనికేతన్ ఎస్ ఎదురుగా, 502334, మెదక్, తెలంగాణ, ఇండియా **శాశ్వత చిరునామా:** తూప్రాన్, మెదక్, 502334, తెలంగాణ, ఇండియా **కార్యాలయ చిరునామా:** రేవంత్ బిల్డింగ్ మెటీరియల్ సప్లై, రేవంత్ బిల్డింగ్ మెటీరియల్ సప్లై, 13-137/10, విద్యా నగర్, ఆర్‌డిఓ ఆఫీస్ దగ్గర, సిద్దిపేట, 502334, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా **పుల్లగూర్ల రేణుక** 13-137/10, శ్రీనికేతన్ ఎస్ ఎదురుగా, చూల్ మెదక్, శ్రీనికేతన్ ఎస్ ఎదురుగా, 502334, మెదక్, తెలంగాణ, ఇండియా **శాశ్వత చిరునామా:** ఇంటి నెం. 3-47, రావురూకుల సిద్దిపేట, మెదక్, రావురూకుల, సిద్దిపేట, 502107, మెదక్, తెలంగాణ, ఇండియా. | మెదక్ జిల్లా, తూప్రాన్ మున్సిపాలిటీ & మం॥, రావెల్లి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 317//, 314/, 319//1 & 319//2 లలో 242 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 36 పై ఉన్న ఇంటి నెం. 3-21/7/బి/1 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 37, పడమర: 18 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 35. | 14/నవంబర్/2025 రూ. 52,30,288/- | 09-04-2026 |
| 4 | బ్రాంచ్ పేరు: వరంగల్ **Uni Code: M0201889 & XPLLN0000001F05** **బోనగాని రాజు** **ఆస్తి చిరునామా:** ఖాళీ ప్లాటు, వార్డు నెం. 16 మరియు బ్లాక్ నెం. 4, సర్వే నెం. 2065, ఇంటి నెం. 16 4 599 4 ఎ దగ్గర, ఫోర్ట్ వరంగల్, వరంగల్, తెలంగాణ-506002 **నివాసి చిరునామా:** ఇంటి నెం. 18 5 311, కరీమాబాద్, గుండుబావులు, వరంగల్-506002, తెలంగాణ. **కార్యాలయ చిరునామా:** శ్రీ రాజ రాజేశ్వరి ఏజెన్సీ, ఇంటి నెం. 16 2 180 1, మెయిన్ రోడ్, కరీమాబాద్, సుభాస్ విగ్రహం దగ్గర, వరంగల్ ఫోర్ట్ ఖిలా, వరంగల్-506002, తెలంగాణ. **బోనగాని మమత** ఇంటి నెం. 18 5 311, కరీమాబాద్, గుండుబావులు, వరంగల్-506002, తెలంగాణ. | ఖిలా వరంగల్ మం॥, శివా నగర్ వద్ద 4వ బ్లాక్, వార్డు నెం. 16లో ఫోర్ట్ వరంగల్ రెవెన్యూ గ్రా॥, సర్వే నెం. 2065 పాతది, 1583 (కొత్తది)లో 346.18 చ॥గ॥లు లేదా 289.40 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పింగ్లి జగన్ మోహన్ రెడ్డి భూమి, ఉత్తరం: అద్దంకి విజయ్ మరియు ఇతరుల ఖాళీ స్థలంతో ఇల్లు, దక్షిణం: శ్రీ బుదారపు భాస్కర్ ఖాళీ స్థలం. | 19/నవంబర్/2025 రూ. 38,40,355/- | 13-04-2026 |
| 5 | బ్రాంచ్ పేరు: కరీంనగర్ **Uni Code: HLSA00052BE0 & XPLLN0000004FB** **పైడాకుల రాము** **ఆస్తి చిరునామా:** ఇంటి నెం. 8-2-442, బి మల్లయ్య, సర్వే నెం. 888, కట్టరాంపూర్ ప్రాంతం కార్పొరేషన్ పరిమితులు, కరీంనగర్ జిల్లా, తెలంగాణ. **నివాస చిరునామా:** 8 4 3, గణేష్ నగర్, కరీంనగర్, తెలంగాణ 505001 **శాశ్వత చిరునామా:** 6 27, తాడిచెర్ల, మల్హర్రావు, కరీంనగర్, తాడిచెర్ల కరీంనగర్, తెలంగాణ -505184 **కార్యాలయ చిరునామా:** 3 1 9 10, వై వి రెడ్డి సెంటర్, సివిఆర్ఎన్ రోడ్, కరీంనగర్, తెలంగాణ - 505001 **పైడాకుల రేక** 8 4 3, గణేష్ నగర్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ 505001 **శాశ్వత చిరునామా:** 6 27, తాడిచెర్ల, మల్హర్రావు, కరీంనగర్, తాడిచెర్ల, కరీంనగర్, తెలంగాణ - 505184 | కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులలోని కట్టరాంపూర్ ప్రాంతం వద్ద సర్వే నెం. 888లో మొత్తం విస్తీర్ణము 234.36 చ॥గ॥లు, 117.18 చ॥గ॥ల విస్తీర్ణము, 177.18 చ॥గ॥ల విస్తీర్ణము మరియు ఇంటి నెం. 8-2-441 (పాతది), 8-2-ఆర్ఫ 004 (కొత్తది) కు చెందిన ఖాళీ స్థలంతో సగం పూర్తైన ఇంటి మున్సిపల్ డోర్ నెం. 8-2-441 (పాతది) 8-2-ఆర్ఎ 003 (కొత్తది) గా గల ఆర్‌సిసి రూఫ్ ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి. మల్లయ్య ఇంటి నెం. 8-5-442, 6-0 ఉమ్మడి దారి & ఇతరుల ఇంటి నెం. 8-4-443, పడమర: ఇతరుల ఇల్లు, ఉత్తరం: తిరుపతి రెడ్డి ఇంటి నెం. 8-2-468, దక్షిణం: వి. లావణ్య ఇంటి నెం. 8-2-441 మరియు 6-0 ఉమ్మడి దారి. | 14/నవంబర్/2025 రూ. 28,67,264/- | 10-04-2026 |
| 6 | బ్రాంచ్ పేరు: మంచిర్యాల **Uni Code: BLSA0001A9A4** **శ్రీనివాస్ పల్లె** **ఆస్తి చిరునామా:** ఇంటి నెం. 1-8, సర్వే నెం. 237, పోలీసు స్టేషన్ దగ్గర, దాహెగాం గ్రామం మరియు మండలం, ఆదిలాబాద్, తెలంగాణ- 504273 **నివాస చిరునామా:** ఇంటి నెం. 8-114-5, ఆర్‌టిడి కాలనీ, రామ్‌నగర్, సిసిసి నస్పూర్, ఆర్‌టిడి కాలనీ, ఆదిలాబాద్, మంచిర్యాల, తెలంగాణ - 504302 **కార్యాలయ చిరునామా:** ఎస్ ఎస్ న్యాచురల్ వాటర్ ప్లాంట్, ప్లాట్ నెం. 1-8, దాహెగాం గ్రామం, పోలీసు స్టేషన్ దగ్గర, దాహెగాం మండలం, దాహెగాం, ఆదిలాబాద్, తెలంగాణ - 504273. **పల్లె పోషమ్మ,** ఇంటి నెం. 1-8, దాహెగాం గ్రామం, దాహెగాం మండలం, దాహెగాం, పోలీసు స్టేషన్ దగ్గర, దాహెగాం, ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా, తెలంగాణ - 504302. | సబ్ -జిల్లా ఆసిఫాబాద్, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, కొమరంభీం (ఆసిఫాబాద్) జజిల్లా, రెవెన్యూ మం॥ దాహెగాం, దాహెగాం గ్రామపంచాయతీ పరిమితులలోని దాహెగాం గ్రా॥ వద్ద సర్వే నెం. 237లో ఏరియా విస్తీర్ణము 386 చ॥గ॥లతో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1568, ఇంటి నెం. 1-8 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అరికెల రవి యొక్క ఖాళీ భూమి, పడమర: 32 అడుగుల రోడ్డు, ఉత్తరం: 12 అడుగుల రోడ్డు, దక్షిణం: అజ్మెర రాజ్ కుమార్ యొక్క ఖాళీ భూమి. | 26/సెప్టెంబర్/2025 రూ. 20,10,439/- | 09-04-2026 |
| 7 | బ్రాంచ్ పేరు: హైదరాబాద్-అమీర్‌పేట మెయిన్ **Uni Code: HLSA000612DB** **వెంకటయ్య సాప** **ఆస్తి చిరునామా:** ప్లాట్ నెం. 20, సర్వే నెం. 263 ఎఎ 1, కాథలిక్ చర్చి, తుర్కయాంజల్ గ్రా7ు, కె.వి. రంగారెడ్డి-501510, తెలంగాణ. **నివాస చిరునామా:** ఇంటి నెం. 142, ఎస్‌పి కమ్మగూడ, తుర్కయాంజల్, హయత్‌నగర్, సమీప మార్కెట్, రంగారెడ్డి-501510, తెలంగాణ **కార్యాలయ చిరునామా:** స్వప్న సెంట్రింగ్ వర్క్స్, ఎస్ పి కమ్మగూడ, ప్లాట్ నెం. 137, వీరమణి బిస్కెట్ దగ్గర, తుర్కయాంజల్, హయత్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, కె.వి. రంగారెడ్డి-501510, తెలంగాణ. **సాప సువర్ణ** ఇంటి నెం. 142, ఎస్‌పి కమ్మగూడ, తుర్కయాంజల్, హయత్‌నగర్, సమీప మార్కెట్, రంగారెడ్డి-501510, తెలంగాణ. | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనస్థలిపురం, కమ్మగూడ గ్రామ పంచాయతీ క్రింద, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, తుర్కయాజల్ గ్రా॥, కమ్మగూడ హామ్లెట్ వద్ద సర్వే నెం. 263/సిఎస్1లో 205 చ॥గ॥లు లేదా 171.40 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 20 గల భూమి ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి ప్లాట్లు, ఉత్తరం: ప్లాట్ నెం. 21, దక్షిణం: ప్లాట్ నెం. 19. | 16/సెప్టెంబర్/2025 రూ. 34,97,299/- | 09-04-2026 |

ప్రదేశం: తెలంగాణ
తేది: 15-04-2026
అధీకృత అధికారి
పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్

**క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లి.**
రిజిస్టర్డ్ ఆఫీస్:రిజిస్టర్డ్ ఆఫీస్: W2/14, 1వ అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008
"అనుబంధం-IV-A" [ రూల్ 8(6) నిబంధన చూడండి]
స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం నోటీసు

**సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదవబడిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.**
క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (CLIX) (సెక్యూర్డ్ క్రెడిటర్లు) కు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (CLIX) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారని, కింది రుణగ్రహీతలు, హామీదారులు మరియు కార్పొరేట్ హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన క్రింద పేర్కొన్న మొత్తాన్ని రికవరీ చేయడానికి **04.05.2026న ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే ప్రాతిపదికన విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. డిపాజిట్ చేయవలసిన రిజర్వ్ ధర మరియు ధరావత్తు సొమ్ము వరుసగా క్రింద పేర్కొనబడ్డాయి.

| రుణగ్రహీత పేరు, సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) చిరునామా/లు | వివరణ & ఆస్తి(లు) యజమాని(లు) |
|---|---|
| **1. శ్రీ రాంబాబు సాగంటి తండ్రి కొమరయ్య సాగంటి., 2. శ్రీమతి. సాగంటి మలేశ్వరి C/O సాగంటి రాంబాబు, 3. M/S శ్రీ బాలాజీ ఎగ్స్ సప్లయ్స్ దాని యజమాని ద్వారా. అందరి చిరునామా** - ఇంటి నం. 4-99/15, బోగారం అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ దగ్గర, మేడ్చల్-మల్కాజిగిరి తెలంగాణ - 501301. **క్ర.సం. 1 & 2 ఇక్కడ కూడా:** - ప్లాట్ నెం. 103, కృపా ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ వెనుక, బోగారం, కీసర, విటిసి బోగారం, పిఓ బోగారం, ఉప జిల్లా: కీసర, జిల్లా: మేడ్చల్ మల్కాజ్‌గిరి, రాష్ట్రం: తెలంగాణ - 501301. **ఇక్కడ కూడా:** - ప్లాట్ నెం. 1-1, బోగారం, బోగారం గ్రామం, బోగారం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, తెలంగాణ - 501301. లోన్ నెం. - SHYHLMO000373838, (రుణం మొత్తం చెల్లింపులు జరిగే వరకు 03.04.2025 నుండి వర్తించు భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో పాటు) | ప్రాపర్టీ నం.1 -రంగారెడ్డి జిల్లా, కీసర మండలము, బోగారం గ్రామము మరియు గ్రామ పంచాయతీ, సర్వే నంబర్లు 06 & 14లోని ప్లాట్ నం 103, "కృప ఎన్‌క్లేవ్" నందు, విస్తీర్ణం 190.00 చదరపు గజములు దానికి సమానమైన 158.84 చదరపు మీటర్లలోని యావత్తు. సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరాన: ప్లాట్ సంఖ్య 104, దక్షిణాన: ప్లాట్ సంఖ్య 102, తూర్పున: ప్లాట్ నం.118, పడమరన: 25 అడుగుల వెడల్పు రోడ్డు. ప్రాపర్టీ నం.2 - రంగారెడ్డి జిల్లా, కీసర మండలము, బోగారం గ్రామము మరియు గ్రామ పంచాయతీ, సర్వే నంబర్లు 06 & 14లోని ప్లాట్ నం 104, "కృప ఎన్‌క్లేవ్" నందు, విస్తీర్ణం 190.00 చదరపు గజములు దానికి సమానమైన 158.84 చదరపు మీటర్లలోని యావత్తు. సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరాన: ప్లాట్ నం. 105, దక్షిణాన: ప్లాట్ నం. 103, తూర్పున: ప్లాట్ నం. 117, పడమరన: 25 అడుగుల వెడల్పు రోడ్డు. **(స్వాధీన రకం - భౌతిక స్వాధీనం).** |

| రిజర్వ్ ధర (ఆర్‌పి) & ఇఎండి & పెంపుదల అమౌంట్ | డిమాండ్ నోటీసు ప్రకారం రికవరీ మొత్తం | ఆన్-సైట్ తనిఖీ తేదీ & సమయం | ఇ-వేలం తేదీ & సమయం |
|---|---|---|---|
| రూ. 83,00,000/-, రూ.8,30,000/- రూ. 10,000/- | రూ. 72,15,717.44/- 03.04.2025 నాటికి | 01-05-2026 నుండి 02-05-2026 ఉ. 10.00 నుండి సా. 5.00 వరకు | 04.05.2026 - ఉ.11 నుండి మ॥ 1 వరకు (ఒక్కొక్కటి అపరిమితంగా 5 నిమిషాల పొడిగింపులతో) |

**EMD మొత్తాన్ని NEFT/RTGS/నిధుల బదిలీ ద్వారా క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్', ఖాతా నం. 341905000665 _ICICIBANK_IFSC-ICIC0003419** పేరుతో జమ చేయాలి
**EMD డిపాజిట్ చేయడానికి మరియు బిడ్ పత్రాలను అప్‌లోడ్ చేయడానికి చివరి తేదీ: 02-05-2026 మధ్యాహ్నం 12.00 వరకు www.bankeauctions.comలో**
ఇఎండి మొత్తాన్ని మినహాయించి తుది కొనుగోలు ధరలో మిగిలిన 25% పైన వివరించిన విధంగా, విజయవంతమైన బిడ్డర్ RTGS / NEFT ద్వారా తదుపరి పని దినం నాటికి Clix యొక్క E-వేలం ఖాతాలో జమ చేయాలి. తుది కొనుగోలులో మిగిలిన 75% వేలం తేదీ నుండి 15 రోజులలోపు పైన పేర్కొన్న అదే E-వేలం ఖాతాలో RTGS / NEFT ద్వారా జమ చేయాలి. విజయవంతం కాని బిడ్డర్లకు ఇఎండి వాపసు 5 పని దినాలలోపు బిడ్డర్ బిడ్ ఫారంలో పేర్కొన్న ఖాతా నంబర్‌లో మాత్రమే జమ చేయబడుతుంది.
**నిబంధనలు మరియు షరతులు:- E-వేలం ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు "ఆన్‌లైన్‌లో" నిర్వహించబడుతుంది. వేలం Clix యొక్క ఆమోదించబడిన సర్వీస్ ప్రొవైడర్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా www.bankeauctions.com వెబ్ పోర్టల్‌లో నిర్వహించబడుతుంది. బిడ్ పత్రాలు, ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులు www.bankeauctions.inలో అందుబాటులో ఉన్నాయి. అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. అయితే, ఉద్దేశించిన బిడ్డర్లు వేలంలో ఉంచిన ఆస్తుల యొక్క టైటిల్ మరియు ఆస్తి/లను ప్రభావితం చేసే బకాయిలు, క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/వాటి గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవాలి, ఈ విషయంలో, e-వేలం ప్రకటన Clix యొక్క ఏదైనా నిబద్ధతను లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరుస్తుందని భావించబడదు. వేలం ప్రక్రియకు సంబంధించి ఏదైనా సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు సంబంధించిన ఏవైనా వివరాల కోసం దయచేసి +91-7291981124/25/26 మరియు ఈ-మెయిల్ ID - **delhi@c1india.com** ని సంప్రదించండి. ఆస్తికి సంబంధించిన ఏవైనా వివరాల కోసం దయచేసి **శ్రీ ఆయుష్ గుప్తా, (M) 9999916811** ని సంప్రదించండి. ఇంగ్లీష్ మరియు హిందీలో ప్రచురించబడిన వేలం నోటీసుల మధ్య ఏదైనా వ్యత్యాసం/అస్థిరత ఉంటే, ఇంగ్లీషులో ప్రచురించబడిన నోటీసులోని విషయాలే చెల్లుబాటు అవుతాయని దయచేసి గమనించండి. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏ మూడవ పక్ష క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు బాధ్యత వహించరు. అమ్మకం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద సూచించబడిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది. **సర్ఫేసీ చట్టం, 2002 కింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు.**
ప్రదేశం: రంగారెడ్డి, తేదీ: 15.04.2026
అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లి.

## జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

### షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధికి కృషి
### ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,ఏప్రిల్14: జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధిచేశామని మంత్రి తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించామన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతున్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేక పోయారని అన్నారు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకు పట్టిన గ్రహణం జగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. గన్ ఆర్థిక ప్రయోజనాల కోసం తీరంలో కొత్త పోర్టులు, హార్బర్లు రాకుండా గతంలో మాజీ సీఎం వైఎస్సార్ జీవోలు ఇచ్చారని మంత్రి గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వ చర్యలతో జువ్వలదిన్నె హార్బర్‌తో పాటు రామాయపట్నం పోర్టులో కదలికవచ్చిందన్నారు. 2019 మార్చి 7న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు రూ. 288 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక టెండర్లు ఇచ్చి డబ్బులు తిన్నారే తప్ప జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణం పట్టించుకోలేదని ఆరోపించారు. 15వ తేదీన ఏం చెప్పడానికి జగన్ జువ్వలదిన్నె వస్తున్నారని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్టు నుంచి వాడరేవు వరకు తీరంలో ఏ నిర్మాణం చేపట్టకుండా తండ్రి అధికారంతో జీఓ తెచ్చానని చెబుతారా అంటూ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

### స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అని నివాళి

అనకాపల్లి,ఏప్రిల్14: నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు.

## శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత

నంద్యాల,ఏప్రిల్14: శ్రీశైలంలో ఐదుగురు మహిళల వద్ద భారీగా మద్యం పట్టుబడింది. మద్య సీసాలను పోలీసులు సీజ్ చేసి ముద్దాయిలను అరెస్టు చేశారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఆత్మకూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు శ్రీశైలం సిఐ గంగనాథ్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై సుబ్బారెడ్డి, సిబ్బంది కలిసి శ్రీశైలం పరిసర ప్రాంతాలైన రామయ్య టర్నింగ్, టోల్గేట్, టూరిస్ట్ బస్టాండ్లో ఐదుగురు మహిళల ముద్దాయిల వద్ద ఉన్న 24 లీటర్ల సారాయి, 314 డీపీఎల్ 180 ఎం.ఎల్ బాటిల్స్ ను సీజ్ చేసి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. వారిని ఆత్మకూరు కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం సీఐ గంగనాద బాబు మాట్లాడుతూ . శ్రీశైలం పవిత్ర క్షేత్రంలో దేవాదాయ చట్టానికి విరుద్ధంగా అమ్మడం నిషేధం అన్నారు. శ్రీశైలంలో మాంసము, బీడీ, సిగరెట్లు అమ్మిన ఎంతటి వారిపైనా అయిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పుణ్యక్షేత్రంలో ఇలాంటి నిషిద్ధ మైన వాటిపై చాలా కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే పీడి యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామన్నారు.

# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

## తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం
## భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు

అమరావతి,ఏప్రిల్14:
రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఎపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోదీ సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు.



అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టి÷ చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.



# లౌకిక రాజ్యాంగానికి ముప్పు

## ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి
## అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి

విజయవాడ,ఏప్రిల్14:
డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు.
ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంద్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం

### గత ఐదేళ్లు అరచాక పాలన సాగించిన ఘనులు
### ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు
### మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి

అమరావతి,ఏప్రిల్14:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారధి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారధి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు.



# ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర.. ప్రారంభించిన మంత్రి లోకేశ్

అమరావతి,ఏప్రిల్14:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు.



మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చుని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృందానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

సాక్ష్యం



## అంబేద్కర్ జయంతి వేడుకలలో విద్యార్థులకు సన్మానం, ఆర్థిక సాయం అందజేత

కన్నాయిగూడెం, ఏప్రిల్ 14, (సాక్ష్యం) ; ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కన్నాయిగూడెంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాబ్ సేవ సంస్థ మరియు ఏటూరు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబ రిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఖోఖో క్రీడలో ఐదు



సార్లు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన పుట్ట నేతాజీ, అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన శ్రేష్ఠ పరీక్షలో 1214వ ర్యాంక్ సాధించిన మేకల హేమంత్‌ను ఘనంగా సన్మానించి, ఆర్థిక సాయం అందజేశారు. మాబ్ సేవ సంస్థ ప్రతినిధి గవిడి నాగబాబు ఈ సాయం అందించారు. ఈ సందర్భంగా గవిడి నాగబాబు మాట్లాడుతూ పుట్ట నేతాజీ క్రీడా రంగంలో, మేకల హేమంత్ విద్యా రంగంలో సాధించిన విజయాలు ఏటూరు గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు. ఇటువంటి ప్రతిభావంతులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజల పాల్గొనికతో విజయవంతమైన కార్యక్రమం ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే చిట్యాల రాజు, పూనెం రవి, కొక్కెరెక్కల రాజు, మండపు అంకుమల్లు, తల్లాడి లక్ష్మయ్య, చిట్యాల ముతేష్ మాచర్ల బాబు పుట్ట మల్లయ్య తదితరులు హాజరయ్యారు.

## సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమం

### సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్

మాడుగులపల్లి ఏప్రిల్ 14 సాక్ష్యం: మాడుగులపల్లి మండలం లోని కన్నెకల్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా



అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమనీ ఆయన చేసిన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆశయ సాధనలకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ నాగమణి,వార్డ్ సభ్యులు వంశీ, ఏఏపీసీ ఛైర్మెన్ లక్ష్మి,గోగుల శ్రీను, దుర్గయ్య, సైదులు,మనోజ్, అనిల్ రెడ్డి,జానుకు మార్ ,రవి,కొండేటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## దోరకుంట ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలు

కోదాడ ఏప్రిల్ 14, (సాక్ష్యం) కోదాడ మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో ఎస్సీ కాలనీలో



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ పీఏఎస్ చైర్మన్ ముత్తవరపు రమేశ్, శ్రీనివాసరావు, జిల్లే శ్రీనివాసరావు, రాజమల్లు, రవి కుమార్, వెంకటరత్నం, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పాలడుగు నాగరాజు, గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

### గణపతి, సంతోష్, రత్నాబాయి, వార్త శేఖర్ తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్14(సాక్ష్యం): తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్‌ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు.
మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## అంబేద్కర్ ఆశయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి; ఎస్సై ఎస్ కృష్ణయ్య, సర్పంచులు ఆరూరి నరేష్, వద్దే సైదిరెడ్డి

మాడుగులపల్లి ఏప్రిల్ 14 సాక్ష్యం; భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాడుగులపల్లి మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు , మండల కేంద్ర సర్పంచ్ ఆరూరి నరేష్,చెరువుపల్లి గ్రామ సర్పంచ్ వద్దే సైదిరెడ్డి, ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాడుగు లపల్లి మండల కేంద్ర అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎస్సై ఎస్ కృష్ణయ్య పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఐకెపి సెంటర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్



ఆశయాలను ప్రజలు యూత్ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అంబేద్కర్ యొక్క భావజాలాలను అనుసరించి యూత్ అంబేద్కర్ బోధించు సమీకరించు అనే నినాదంపై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ జెడ్పిటిసి సైదులు, ఉపసర్పంచ్ మల్లెపల్లి వెంకన్న,గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎస్.కె కాసిం, సతీష్ రెడ్డి, ఎరుకల వెంకన్న, ఇటికాల నాగిరెడ్డి,పుల్లెంల



సతీష్ దర్శనం రామ్మూర్తి,పుల్లెంల ఏడుకొండలు, పుల్లెంల శ్రీకర్, దర్శనం అమృత రాజు, పాతకోటి అరుణ్,ఉపేందర్, శ్యాంప్రసాద్,దర్శనం భార్గవ్, కుమార్,చిట్టిబాబు,డేవిడ్, మధు,ఉదయ్,వార్డ్ మెంబర్లు ,గ్రామ సిబ్బంది తదితర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి:జిట్టా నగేష్

### అంబేద్కర్ కు ఘన నివాళులు

చిట్యాల ఏప్రిల్ 14(సాక్ష్యం): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎగుమతులు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు.వట్టిమర్తి గ్రామంలో మంగళవారం నాడు సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన పరిశీలించి మాట్లాడారు.రైస్ మిల్లు యజమానుల బకాయిలు ప్రభుత్వం చెల్లించని కారణంగా ధాన్యం కొనుగోలు స్తంభించి, రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ యంత్రాంగం మధ్య, రైస్ మిల్లు యజమానుల మధ్య రైతులు నలిగిపోతున్నారని చెప్పారు.ప్రభుత్వం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా కాంటాలు



వేయటం లేదని,ఈ విషయం లో సమస్యల పరిష్కారానికి సంబంధింత ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని విమర్శించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బూరుగు విజయ్ కుమార్, నర్రా బిక్షం రెడ్డి,కొంపెల్లి రమేష్, బెల్లపు హరిబాబు, బొడ్డు బాబురావు,సిరిపంగి యాదయ్య, బూరుగు శ్రీను, గోపికృష్ణ, అజయ్ కుమార్,కొంపెల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కందుకూరు, వంగపల్లి, మాసాయిపేట లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు, వంగపల్లి, మాసాయిపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ★తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,మాజీ





మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఆలేరు ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా చిన్న కందుకూరు గ్రామంలో సిసి రోడ్డు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి సర్పంచ్ ఒగ్గు రవళి రానా ప్రతాప్, మాసాయిపేట సర్పంచి కళ్లెం జాంగిర్, మాజీ చిన్న కందుకూరు సర్పంచ్ జహంగీర్, మాజీ కో-ఆపరేటివ్ డైరెక్టర్ కోళ్ల లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

**రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం**

**రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం**

**అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు**

**విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క**

ఖమ్మం,ఏప్రిల్14(సాక్ష్యం): దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ. 22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ. 57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి



పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## నోయిడా అల్లర్ల వెనుక పాక్ హస్తం

**అల్లర్లకు పాల్పడ్డ 300 మంది కార్మికుల అరెస్టు**

**యూపి కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ వెల్లడి**

లక్నో,ఏప్రిల్14(సాక్ష్యం): నోయిడాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. వేతనాల పెంపు, 8 గంటల పని కోసం సోమవారం కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. నోయిడాలోని ఫేజ్-2, సెక్టార్ 60, సెక్టార్ 62, సెక్టార్ 84 సహా పలు ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనకు దిగారు. పలు వాహనాలను తగులపెట్టి.. భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వారు. జాతీయ రహదారి -9 సహా పలు రోడ్లను దిగ్బంధించారు. దీంతో నోయిడా- ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తింది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువులు సైతం ప్రయోగించారు. అయితే, కార్మికుల



హింసాత్మక ఘటనలపై ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ స్పందించారు. దాడిని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హింసగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఇటీవల నోయిడా, మీరట్‌లలో నలుగురు అనుమానితులు అరెస్టయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నిన్నటి దాడికి పాకిస్థాన్‌తో సంబంధం ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి రాజ్‌భర్ చెప్పారు. రాష్ట్రంలో అస్థిరతను సృష్టించేందుకు దేశ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అల్లర్లు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు, తప్పుడు సమాచారానికి ప్రభావితం కాకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు వినేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడాకు చేరుకుని కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి రాజ్ భర్ తెలిపారు.

## యూపిలో కార్మికుల కనీస వేతనంపై 3వేలు పెంపు

### కార్మికుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం

లక్నో,ఏప్రిల్14(సాక్ష్యం): ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కార్మికుల కనీస వేతనాలను రూ. 3వేలు వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కనీస వేతనం పెంచాలంటూ నోయిడా , ఘజియాబాద్‌లోని కార్మికులు చేపట్టిన నిరసనలు



హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. నోయిడా, ఘజియాబాద్‌లలోని నైపుణ్యం లేని కార్మికుల నెలవారీ వేతనాలు రూ. 11,313 నుంచి రూ. 13,690కి పెంచింది. ఇవి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఇతర రంగాల కార్మికులకు కూడా వేతనాలు పెంచుతున్నట్లు పేర్కొంది. అయితే, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లాల్లో ఈ వేతన పెంపు వేరువేరుగా ఉంటుందని స్పష్టంచేసింది. ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమేనని.. వేతన మండలి సమగ్ర సమీక్ష తర్వాత దీనిపై పూర్తి నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. నోయిడాలో మంగళవారం కూడా ఆందోళనలు చెలరేగాయి. తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న కార్మికులు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కొందరు రాళ్ల దాడికి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. వేతనాలు పెంచాలంటూ సోమవారం నోయిడాలో వేల మంది కార్మికులు ఆందోళన చేపట్టారు. కొంతసేపటికే అవి హింసాత్మకంగా మారాయి. పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో సహా కార్లు తగలబెట్టడం, రహదారులను దిగ్బంధించడం వంటివి చోటుచేసుకున్నాయి. పరిశ్రమలోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా హింసాత్మక ఘటలనకు పాల్పడిన 300 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా.. ఇక్కడ ఇటీవల పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో కొందరు వ్యక్తుల అరెస్టులు జరిగాయి. ఈ క్రమంలో తాజా ఘర్షణల్లో పాక్ ప్రమేయం ఉందేమోనన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ కార్మికశాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ పేర్కొన్నారు.

## ఓఆర్‌ఆర్‌పై ప్రమాదం: ఇద్దరు మృతి

రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట వద్ద ఔటర్ రింగ్‌రోడ్డు పై ప్రమాదం జరిగింది. మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

చిట్యాల ఏప్రిల్ 14(సాక్ష్యం);
చిట్యాల మున్సిపాలిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ అనంతరము మహనీయుల విగ్రహాల వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్ ఆధ్వర్యంలో





అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.తదనంతరం అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడటంతో పాటు అందరి సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజానికి సమానత్వాన్ని ప్రసాధించిన గొప్పవ్యక్తి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు,కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్,కుక్కల మోహన్,బొబ్బలి సందీప రాంరెడ్డి,కోనేటి ఎల్లయ్య,దేశపాక లతా రాజేష్,జేరిపోతుల సత్యనారాయణ షబానా అజీమ్,నిమ్మనగోటి శ్రీను నాయకులు ఎస్కే ఇబ్రహీం, లింగస్వామి,కళ్లెం నరసింహ,కళ్లెం రాజు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చిట్యాల ఏప్రిల్ 14(సాక్ష్యం)
చిట్యాల మండలంలోని పలు గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పెద్ద కాపర్తి లో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం,ఆరెగూడెం లో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్,చిన్నకాపర్తిలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, వెలిమినే





డులో సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి,గుండ్రాంపల్లి లో సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న,వెంబాయి లో సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న,బోయగుబ్బలో సర్పంచ్ రేగుల గద్ద స్వామిలు బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన ఆశయాలను స్మరించుకున్నారు.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తెలంగాణ ఆవిర్భావం జరిగిందని,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. కుల రహిత సమాజం విద్య ఆవశ్యకతపై బాబాసాహెబ్ ఆశయ సాధనకు ప్రతిన బూని సమాజంలో అందరూ సమానమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఉప సర్పంచ్ లు ఓర్సు సైదులు,ఉప సర్పంచ్ ఆకుల కృష్ణ,ఉపసర్పంచ్ బొమ్మగోని లింగస్వామి,పంచాయతీ సెక్రటరీలు శ్రీధర్ రెడ్డి,శారద, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు

చిట్యాల ఏప్రిల్ 14(సాక్ష్యం):
చిట్యాల మండలం బొంగోని చెరువు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన



కాలనీవాసులు అనంతరం మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం మూక్‌నాయక్ పత్రికను ప్రారంభించారు,బహిష్కృత హితకారిణి సభ'ను స్థాపించారు. మహాడ్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సమరసత కోసం పోరాడారు. స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా,రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగుల రాములు,కట్ట రవి, గుండమ్మల లింగయ్య, గంగుల మల్లయ్య,యనమల యాదగిరి, గంగుల నరసింహ,గుండుమల్ల యాదయ్య,గుండుమల్ల నరేష్,గుండుమల్ల మల్లేష్,గంగుల వెంకన్న,కట్ట యాదమ్మ, గంజి ముత్తమ్మ,ఏపూరి నవనీత, గంగుల స్వప్న,కట్ట సత్యనారాయణ,గంగుల నవనీత సన్ని తదితరులు పాల్గొన్నారు.

# కంభం లో ఘనంగా " భీంరావ్ రాంజీ అంబేద్కర్ " జయంతి వేడుకలు..

**జై భీమ్ లు నినాదలతో దద్దరిల్లిన " కంభం " పట్టణం..**

**" ప్యూన్ లేదు కనుక అంబేద్కర్ కు నీళ్ళు లేవు" : పులుగుజ్జు సురేష్**

**అంబేద్కర్ మొండి ధైర్యమే..ఆయన ఆయుధం : కొత్తపల్లి విజయ్ కుమార్**

**అంబేద్కర్ జీవితమే "మొండి ధైర్యానికి" నిదర్శనం : దారా.బాలక్రిష్ణారావు**

**దేశంలో మహిళలకు ఆస్తిహక్కు,విడాకుల హక్కు అంబేద్కర్ పుణ్యమే : కంచర్ల నాగేశ్వరరావుగౌడ్**

**మొండిగా ఉండకపోతే బానిసత్వం తప్పదు : మాదాసు రంగనాయకులు**

**నీ హక్కుల కోసం నువ్వే పోరాడాలి : గుర్రం శోభనబాబు**

మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం:
మంగళవారం నాడు కంభం పట్టణంలో గల వై జంక్షన్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా " ఆధ్వర్యంలో ప్రోగ్రాం కన్వీనర్ " కొత్తపల్లి విజయ్ కుమార్ " నేతృత్వంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యాక్రమాన్నికీ " భారత రాజ్యాంగ పీఠిక " ప్రతిజ్ఞ తో ప్రారంభించడం జరిగింది.ముందుగా యద్దనపూడి శేఖర్ గానామృతంతో " ఇది బొమ్మ కాదురా చిన్ని తండ్రి "అంటూ సభకు హాజరైన ప్రజలను మంత్రం మూర్దులను చేశారు. అనంతరం అంబేద్కర్ పాటకు తన నృత్యంతో " యద్దనపూడి నవీన్ " హుషారు రెత్తెక్కించారు.సభ ప్రారంభ అధ్యక్షులుగా అడ్వకేట్ " దారా. బాలకృష్ణారావు " తో ప్రారంభించి " సభ అధ్యక్ష బాధ్యతలను "కొత్తపల్లి విజయ్ కుమార్ " అందించడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి " పులుగుజ్జు సురేష్ " మాట్లాడుతూ అంబేద్కర్ మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించడం వలన అంబేద్కర్ చిన్నతనం లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు.అతను వేరే పిల్లలతో కలవకుండా,మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టేవారు.మిగతా కులం వాళ్ళకి భిన్నంగా అస్పృశ్యులు నీళ్ళు తాగాలంటే ప్యూన్ (కార్మికుడు) వచ్చి ఇచ్చేవాడు.అతను లేకపోతే పిల్లలు నీళ్ళు తాగే అవకాశం వుండేది కాదు. ఈ దుస్థితిని అంబేద్కర్ క్లుప్తంగా " ప్యూన్ లేదు కనుక నీళ్ళు లేవు" అని అంబేద్కర్ రాసిన రచనలలో వివరించాడు అంటూ పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా వ్యవస్థాపకులు " " పులుగుజ్జు సురేష్ " పేర్కొన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరాడు.1915లో ఎం.ఏ.1916లో పి.హెచ్.డి.పట్టాలను పొందాడు.ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ళ తర్వాత ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా అనే పేరుతో ప్రచురితమయ్యింది.1917లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చాడు. అప్పటికి అతని వయస్సు 27 ఏళ్ళు. ఒక దళితుడు అంత గొప్ప పేరు సంపాదించు






కోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించిందన్ని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు గుర్తు చేశారు.అనంతరం బీసీ జేఏసీ చైర్మన్ "మాదాసు రంగనాయకులు " మాట్లాడుతూ 1927లో మహాద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది.మహారాష్ట్ర, గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు.మహాద్ చెరువులోని నీటిని త్రాగుటకు వీలు లేకపోయినా, అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేకుండినది.అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారంటూ ఆయన పేర్కొన్నారు. అనంతరం పిఏఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారమును చూపగా అంబేద్కర్ ఈ విషయములో గాంధీతో విభేదించాడు.అంటరాని కులాలు ఆర్థికముగా బలపడనిదే, రాజకీయాధికారము పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారము దొరకదని అంబేద్కర్ భావించినట్లుగా ఆయన ప్రసంగించారు.తదుపరి ఇంకా మాట్లాడిన ప్రముఖులలో ఇలా ఉన్నాయి.సైమన్ కమిషన్ భారత దేశాన్ని 1928 లో పర్యటించింది.ఆ పర్యటన అనంతరం ఆ కమిటీ బ్రిటిష్ ప్రభుత్వానికి అందించిన నివేదికను చర్చించడానికి బ్రిటిష్ ప్రభుత్వం మూడు రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పరచింది. ఈ సమావేశాలు 1930,1931,1932 లలో జరిగాయి.ఈ మూడు సమావేశాలకు అంబేద్కర్ హాజరు కాగా రెండవ సమావేశములో భారత జాతీయ కాంగ్రెస్ తరపున గాంధీ హాజరు అయ్యారు.ఈ సమావేశములోనే గాంధీకి అంబేద్కర్‌కు మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. అంబేద్కర్ దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఇవ్వాలని పట్టుబట్టగా,అలా ఇస్తే హిందూ సమాజం విచ్ఛిన్నమవుతుందని అందుకు గాంధీ ఒప్పుకోలేదు. ఏకాభిప్రాయం కుదరకపోవడముతో రెండవ రౌండ్ టేబుల్ సమావేశము నుండి గాంధీ బయటకు వచ్చేసాడు. 1932 లో రామ్సే మెక్ డోనాల్డ్ "కమ్యూనల్ అవార్డు"ను ప్రకటించడం జరిగింది. దీని ప్రకారం దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ప్రతిపాదించడం జరిగింది.ఈ ప్రకటన వెలువడే నాటికి గాంధీ శాసనోల్లంఘన ఉద్యమములో భాగముగా అరెస్ట్ అయి ఎరవాడ జైలులో ఉన్నాడు.ఈ ప్రకటన గురించి తెలుసుకొని గాంధీ నిరాహారదీక్ష చేపట్టాడు. దేశంలో ప్రతి రాజకీయ పార్టీ పై అంబేద్కర్ ప్రభావముంది. ఇది కేవలం దళిత వోట్లు దక్కించుకొనటానికే కాని సమాజాభ్యుదయం జరగటంలేదనే విమర్శ ఉంది.చైత్యభూమి అనేది (డా. బాబాసాహెబ్ అంబేద్కర్ మహాపరినిర్వాన్ మెమోరియల్ ) ఒక బౌద్ధ చైత్యం,భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ దహన స్థలం.ముంబైలోని దాదర్ చౌపటీ (బీచ్) పక్కనే ఉన్న ఈ స్థలం,ప్రతి సంవత్సరం అంబేద్కర్ వర్ధంతి (మహాపరినిర్వాన్ దివస్) డిసెంబరు 6న లక్షలాది మంది అంబేద్కర్ అనుచరులకు ఈ చైత్యభూమి పూజనీయమైన పుణ్యక్షేత్రంగా నిలుస్తోంది.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మొండి ధైర్యం:
బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితమే "మొండి ధైర్యానికి" నిదర్శనం. వేల ఏళ్ల వివక్షను ఎదిరించి, ఒక్కడే నిలబడి చరిత్ర మార్చిన వ్యక్తి ఆయన.

1. చదువు కోసం పడ్డ పట్టుదల
– అంటరానితనం: స్కూల్లో క్లాసు బయట కూర్చోబెట్టారు. నీళ్ల తాగాలంటే ప్యూన్ పోయాలి. టీచర్లు ముట్టుకోరు.
– అవమానాల మధ్య: కాలేజీలో సంస్కృతం చదవనివ్వలేదు – "శూద్రులకు అర్హత లేదు" అన్నారు. అయినా పట్టుదలతో పర్షియన్ తీసుకుని పాస్ అయ్యారు.
– విదేశాలకు: బరోడా మహారాజు సాయంతో అమెరికా, ఇంగ్లండ్ వెళ్లి కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో డిగ్రీలు, PhD, DSc, బార్-అట్-లా చేశారు. ఆ రోజుల్లో అది ఊహకందని విషయం.

2. సమాజంతో ఢీ అంటే ఢీ
– మహద్ సత్యాగ్రహం 1927: చెరువులో నీళ్లు తాగే హక్కు కోసం వేల మందితో ఉద్యమం. మనుస్మృతిని బహిరంగంగా తగలబెట్టారు. "మీరు మనుషులే" అని దళితుల్లో ధైర్యం నింపారు.
– కాలారాం దేవాలయ ప్రవేశం 1930: దేవాలయంలోకి అందరికీ ప్రవేశం కావాలని 15,000 మందితో సత్యాగ్రహం. 5 ఏళ్లు పోరాడారు.
– పూనా ఒడంబడిక 1932: గాంధీకి ఎదురు నిలబడి దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు అడిగారు. గాంధీ నిరాహార దీక్ష చేస్తే, దళితుల భవిష్యత్ కోసం రాజీ పడి రిజర్వేషన్లు సాధించారు. ప్రాణాలకు తెగించే ఒత్తిడిని ఎదుర్కొన్నారు.

3. రాజ్యాంగ నిర్మాతగా మొండితనం
– డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్: 7 మందిలో 6 మంది మానేసినా, అనారోగ్యంతో ఉన్నా ఒక్కడే 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రాజ్యాంగం రాశారు.
– హిందూ కోడ్ బిల్లు: మహిళలకు ఆస్తి హక్కు, విడాకుల హక్కు కోసం బిల్లు పెడితే పార్లమెంట్ వ్యతిరేకించింది. నెహ్రూ కూడా వెనక్కి తగ్గితే, "నా మాట నెగ్గకపోతే రాజీనామా" అని మంత్రి పదవిని వదిలేశారు.

4. చివరి మొండి నిర్ణయం – మత మార్పిడి
– "నేను హిందువుగా పుట్టినా, హిందువుగా చావను" అని 1935లో ప్రకటించారు.
– 21 ఏళ్లు అన్ని మతాలను చదివి, 1956లో 5 లక్షల మందితో బౌద్ధం స్వీకరించారు. చనిపోయే 2 నెలల ముందు కూడా వెనక్కి తగ్గలేదు అంటూ అంబేద్కర్ జీవిత విశేషాలను ఘనంగా ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమానికి డాక్టర్ కేశవ పాల్, బిషప్ గుర్రం జాన్ రంగయ్య,మూడమంచు గురవయ్య యాదవ్,గుర్రం శోభన్ బాబు,జమ్మలమూడి.అనిల్ ,బిచ్చ పోగు జయరావు,డాక్టర్ కిరణ్, మనోహర్,బింగి బుజ్జి,కువారపు రాజేష్,చాట్ల పవన్,కుంపటి భాస్కర్, వినుకొండ.ప్రభాకర్,వినుకొండ.రవి, బుద్దుల బాబురావు,చల్లగాలి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీంరావ్ రాంజీ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

### మండల వ్యాప్తంగా విశేషంగా నిర్వహించిన ఉత్సవాలు

మెదక్ జిల్లా, టేక్మాల్, ఏప్రిల్ 14 (సాక్ష్యం న్యూస్):
భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు టేక్మాల్ మండల









కేంద్రం తో పాటు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. ఉదయం నుంచే గ్రామాల్లో వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, చౌరస్తాలు, ప్రధాన కూడళ్లలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, "అంబేద్కర్ చూపిన సమానత్వం, న్యాయం మార్గంలోనే సమాజం ముందుకు సాగాలి. ఆయన సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం" అని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని గుర్తుచేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో యువత ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించగా, కొన్నిచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, ప్రసంగాలతో వేడుకలు మరింత ఉత్సాహంగా కొనసాగాయి. పాఠశాలల విద్యార్థులు కూడా పాల్గొని అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రసంగాలు చేశారు. ప్రత్యేకంగా, గ్రామస్థులు సామూహికంగా ప్రమాణ స్వీకారం చేసి, కుల వివక్ష రహిత సమాజ నిర్మాణానికి కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు. "సమాన హక్కులు – సమాన అవకాశాలు" అనే నినాదాలతో మండలం మొత్తం మారుమోగింది. మొత్తంగా టేక్మాల్ మండలం అంతటా అంబేద్కర్ జయంతి వేడుకలు ఒక పండుగ వాతావరణాన్ని తలపించాయి. ప్రతి గ్రామంలో ప్రజలు ఏకమై, మహనీయుడికి ఘన నివాళులు అర్పించడం విశేషం.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

చిట్యాల ఏప్రిల్ 14 (సాక్ష్యం):
రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీలో బేడ బుడగ జంగాల జిల్లా నాయకులు కళ్లెం నరసింహా ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల నాయకులు శిరీషలా లింగస్వామి, శిరీషాల మహేష్,కళ్లెం వెంకటేష్, శిరీషాల నరసింహ,సల్ల రామచంద్రం,చల్ల నరసింహ,కళ్లెం భాష,శిరీషాల మహేష్,కళ్లెం అశోక్,శిరీషాల విష్ణు,శిరీషల సాయి,శిరీషాల లక్ష్మమ్మ,కళ్లెం యాదమ్మ,కడమంచి ముత్తమ్మ, కళ్లెం ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయ మార్గమే దేశానికి దిశ: కలెక్టర్ ప్రతిమా సింగ్

### మెదక్ కలెక్టరేట్‌లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అధికారుల నివాళి, యువతకు ప్రేరణాత్మక సందేశం

మెదక్, టేక్మాల్,ఏప్రిల్ 14 (సాక్ష్యం న్యూస్):
భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ






సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా, ఉపాధి అవకాశాలు అన్నీ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... అంబేద్కర్ జీవితంలో ఎన్నో కష్టాలు ఎదురైనా తన సంకల్పంతో ఉన్నత స్థానానికి చేరుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి, మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్, ఆర్డీవో రమాదేవి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్, రాజ్ కుమార్, కమిటీ సభ్యులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి

# డా బీఆర్ అంబేద్కర్ చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్












**సూర్యాపేట జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం( ఏప్రిల్ 13 ):** మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖమ్మం క్రాస్ రోడ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన డా, బీఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్!!బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు మనము ఋణపడి ఉంటామని ఉద్బోధించారు. ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదువుకొని న్యాయ, ఆర్థిక, సామాజిక, సాంఘిక వంటి అనేక శాస్త్రలు చదివారని, లండన్ లో ఎకనామిక్స్ చదివి ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని, అంతేకాకుండా అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని అన్నారు. సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని, విద్య ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన, బడుగు, బలహీన,వెనుకబడిన,మైనార్టీల వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టిందని,తొండ,చిలుకూరు,గడ్డిపల్లి లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఒక్కొక్క స్కూల్ కు రూ.రెండు వందల కోట్ల ఖర్చు చేస్తుందని వివరించారు.అదే విధంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, గొప్ప మహానీయుడు, అని కొనియాడారు.బడుగు,బలహీన, మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు కూడ అనేక హక్కులు కల్పించారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదిత మాట్లాడుతూ బడుగు,బలహీన,అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని మహిళా రిజర్వేషన్లు,మహిళలు చదువుకోవడానికి కూడా అనేక అవకాశం కల్పించారన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాచరచన,ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్,ఎస్పీ బహుమతులు అందజేశారు.తదుపరి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక తొంభై తొమ్మిది రోజుల కార్యక్రమంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత గురించి జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,జిల్లా రవాణా అధికారి రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి తదుపరి ఫ్లెక్సీలు,చార్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి,ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత,మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి,వైస్ చైర్మన్ షఫీఉద్దీన్,జిల్లా అధికారులు,సూర్యాపేట తహాశీల్దార్ కృష్ణయ్య,డిసిసి జిల్లా ప్రెసిడెంట్ గుడిపూడి నరసయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,నాయకులు బొల్లెద్దు వీరయ్య,చింతలపాటి చిన్న శ్రీరాములు,జీడి బిక్షం,ములకలపల్లి రాములు,డాక్టర్ రామ్మూర్తి,పల్లెటి లక్ష్మణ్,టిఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్,అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డా బిఆర్ అంబేద్కర్, కామ్రేడ్ జార్జిరెడ్డిల స్ఫూర్తిని కొనసాగిద్దాం

– పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి




**సూర్యాపేట జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం(ఏప్రిల్ 14 ):** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా,,బి.ఆర్ అంబేద్కర్, యువ మేధావి, ఇండియన్ ఐన్ స్టీన్, ఉస్మానియా అరుణతారా, పి.డి.ఎస్.యు వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి ల స్ఫూర్తితో ఫాసిస్ట్ విధానాలపై ఉద్యమించాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి విద్యార్థులు పిలుపునిచ్చారు.డా!!బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి, కామ్రేడ్ జార్జిరెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పి.డి.ఎస్.యు ఆధ్వరంలో చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ డా!!బి. ఆర్ అంబేద్కర్, జార్జిరెడ్డి లు అగ్రకుల బ్రాహ్మణీయ ఆధిపత్య హిందూ ఫాసిస్టు దాడులను ఎదుర్కొన్నారని అన్నారు. అంబేద్కర్ అనేక అవమానాలను, అణిచివేతను అదిగమించి ఉన్నతమైన చదువులు చదివి అణగారిన వర్గాల అభ్యున్నతికోసం భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు.జార్జిరెడ్డి 23ఏండ్ల ప్రాయంలోనే ఉస్మానియా యూనివర్సిటీ లో ఫాసిస్ట్ మూకల అరాచకాలను ప్రశ్నించాడని, పెద విద్యార్థుల గొంతుకగా అవినీతి, అక్రమాలను ప్రశ్నించాడని అన్నారు.ఏ బి వి పి, ఆర్.ఎస్.ఎస్ దాడులను తిప్పికొడుతూనే విద్యార్థులను జాగృతం చేశాడని కొనియాడారు.అంబేద్కర్, జార్జిరెడ్డి లిద్దరి లక్ష్యం మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను ఎండగట్టారని పేర్కొన్నారు.దేశంలో కులం,మతం లేని నూతన సమాజాన్ని ఆవిష్కరించాలని కళలు గన్నారని తెలిపారు.వందేళ్ల క్రితం అణగారిన వర్గాల ప్రజలపై బుసగొట్టిన ఫాసీజమే నేడు బలంగా వెల్లూనుకొని భారత రాజ్యాంగం పై, రిజర్వేషన్స్ పై దళిత, బహుజన, ఆదివాసి,గిరిజన ప్రజలపై, హక్కులపై, స్వేచ్ఛపై, చట్టాలపై దాడులు చేస్తుందని అన్నారు. ఈ దాడులకు వ్యతిరేకంగా అంబేద్కర్, జార్జిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు అఖిల, శైలజ,సంధ్య,నవ్య, పావని, వెన్నెల,అనూష,శ్రీధర్ ,మహేష్,నవీన్ ,వినయ్ ,పవన్, విజయ్ తదితరులున్నారు.

# మనూర్ పోలీస్ స్టేషన్‌లో విషాదం



**ఖేడ్ ఏప్రిల్ 14( సాక్ష్యం న్యూస్ )** సంగారెడ్డి జిల్లా మనూర్ పోలీస్ స్టేషన్‌లో విషాదం నెలకొంది. అక్కడ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గోవింద నాయక్ సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు మరణించారు. ఈ ఘటన పోలీస్ స్టేషన్ ఆవరణలోనే చోటు చేసుకున్నట్లు సమాచారం.అయితే, ఆయన మృతికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన మృతితో పోలీస్ శాఖలో విషాద ఛాయలు అలముకున్నాయి.!

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు







**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ లిసాక్ష్యం( ఏప్రిల్ 14)లి** అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని కోర్టు సెంటర్లో భారత రత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,అనంతరం నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం,ఇతరులకు తెలియజేయడం,తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం,ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.రహదారి భద్రతా ప్రతిజ్ఞ నేను భారతదేశ పౌరుడిగా,మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని,ఇతరులకు తెలియజేస్తానని,తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని,రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో కుల సంఘాల ప్రతినిధులు జిల్లాలోని ప్రజలు అన్ని విభాగాల సిబ్బంది తో కలిసి అంబేద్కర్ జయంతి వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ ప్రస్తుత యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాల కలుగునంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని ఆయన చూపిన అంటరానితనం, కుల వివక్షత తదితర అంశాలపై ఇప్పటికీ చేస్తున్న కృషి ఆయన చలివే అని అన్నారు,యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులను గౌరవిస్తూ మంచి ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు అత్యంత ముఖ్యమైన పథకాలు అంశాలను చేరవేస్తూ అవగాహన కల్పిస్తుందని అన్నారు. రోడ్,ఫుడ్ సేఫ్టీ,డ్రగ్స్ నిర్మూలన,వైద్య శిబిరాలు,తదితర ప్రత్యేక ప్రణాళిక ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పథకాలను అమలు చేస్తుందన్నారు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలకు ఆదర్శం భారత రాజ్యాంగం అని రాజ్యాంగం ద్వారా ఏర్పడిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అత్యున్నతమైన స్థానంలో ఉన్నటువంటి యూపీఎస్సీ రాజ్యాంగం ద్వారానే ఏర్పడిందని,అట్టి సంస్థ ద్వారా దేశంలోనే అత్యున్నత సర్వీసులలో ఉత్తీర్ణత పొంది ప్రజలకు సేవ చేయడం ద్వారా ఆయన ఆశయాలను కొనసాగించడం జరుగుతుందని అన్నారు,మహిళలు అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు కచ్చితంగా ఉండాలనే అంబేద్కర్ ఆలోచన రాజ్యాంగం ద్వారా అమలు జరిగిందని గుర్తుకు చేశారు.కొన్నిచోట్ల గ్రామీణ ప్రాంతాలలో కుల వివక్షత నిర్మూలనకు ఖచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థలు లోకల్ బాడీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు,కోర్ట్ సెంటర్, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాటల ద్వారా అందరిని ఆకట్టుకున్నారు,ఈ సభలో పాల్గొన్న వివిధ కుల సంఘాల ప్రతినిధులు మహిళా ప్రతినిధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తమ సందేశాలను సూచనలను, సలహాలను అందించారు,ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి,ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మహిళా ఉద్యోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముర్కుంజాల్‌లో

# డా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

– సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్




**ఖేడ్ ఏప్రిల్ 14( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని ముర్కుంజాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమం డబ్బు చప్పులతో మంగళ హారతులతో గ్రామంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శాలు, సామాజిక సంస్కరణలు, రాజ్యాంగ రూపకర్తత్వం మనల్ని ఎల్లప్పుడూ ప్రేరేపిస్తూ ఉంటాయని ఆయన ప్రస్తావించారు.అంబేద్కర్ సమతుల్యత, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్ర్యం ఆలోచనలను అమలు చేసి దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యుదయం కోసం కట్టుబడి పనిచేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయరావు పాటిల్, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, కంగ్టి మండల్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సాయ గౌడ్, బంజ.శివకుమార్ పాటిల్, డీలర్.మల్గొండ కురుమ,వినోద్ రావు పాటిల్, ప్రకాష్ రావు పాటిల్, ముదిరాజ్ శేఖర్, చాకలి పండరి, బంజ.శంకరప్ప,కుమ్మరి సంజువు, కోటగిరి లక్ష్మణ్, మీసాల విట్టల్, కురమ పండరి గొండ, మేత్రి యాదయ్య, మాదిగ యాదయ్య, సారంగి మోహన్, సారంగి యాదయ్య, సారంగి అభిలాష్, మాదిగ శివయ్య, గైని దత్తు, గైని ప్రవీణ్, గైని. సాయిరాం, గైని మచ్చేందర్, కొన్నింటి విట్టల్, గైని యాదయ్య, కొండల నగేష్, కొండల సంజువు , గైని.నితిన్,గైని. తుకారం గైని.మల్లయ్య, గైని.తిప్పయ్య, గైని. అంజయ్య, గైని.రమేష్, గైని, యాదయ్య, గైని.రమేష్ కొనేంటి పండరి, ఖాజాపూర్ రమేష్, సంతోష్ బీమ్రా, గైని.విట్టల్, గైని సురేష్, అంబేద్కర్ సేవ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు వివిధ సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్‌లో
# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఉప్పల్, ఏప్రిల్ 14( సాక్ష్యం):** నాచారం, హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని ఎర్రకుంటలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు జంగం అశోక్, కృష్ణంరాజు, నరేష్ క్రాంతి, యాదగిరి, మహేష్, మహేందర్, సహదేవ, ఆశన్న, నర్సింగ్, పార్షిరాం, హరి, వెంకటేష్, అర్జున్, ధనం, సందీప్, కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి, గందమల్ల గోపి, నవీన్ చింటూ, వేణుగోపాల్, సురేందర్ స్వామి, క్రాంతి కుమార్, మంజులవాణి, అరుణ, పార్వతి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాచారం ఎర్రకుంటలో ఘనంగా
# అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఉప్పల్, ఏప్రిల్ 14 (సాక్ష్యం):** నాచారం ఎర్రకుంటలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడల మల్లికార్జున్, ప్రకాశ్ రెడ్డి, గోపాల్, మల్లెల నర్సింగ్, రాగిరి మోహన్ రెడ్డి, భావన గౌడ్, గొల్లురి అంజన్న, సాయిజన్ శేఖర్, రవీందర్ రెడ్డి, నల్లా రాధాకృష్ణ, మారయ్య, అషు ప్రవీణ్, మోహన్, నూతన్ కంటి రాజు, జంగం అశోక్, కృష్ణంరాజు, నరేష్ క్రాంతి, యాదగిరి, మహేష్, మహేందర్, సహదేవ, ఆశన్న, నర్సింగ్, పార్షిరాం, హరి, వెంకటేష్, అర్జున్, ధనం, సందీప్, కుమార్, ప్రవీణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## పరమేశ్వర్ రెడ్డి చొరవతో
# మల్లాపూర్ డివిజన్‌లో డ్రైనేజీ పనుల ప్రారంభం





**ఉప్పల్, ఏప్రిల్ 13 (సాక్ష్యం):** మల్లాపూర్ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం అయ్యాయి. భవాని నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై స్పందిస్తూ కాంగ్రెస్ నాయకులు చర్యలు చేపట్టారు. "బస్తి బాట" కార్యక్రమంలో భాగంగా భవాని నగర్ స్ట్రీట్ నెంబర్ 3, 15 ప్రాంతాలను సందర్శించిన నెమలి అనిల్ కుమార్ దృష్టికి కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యను తీసుకువచ్చారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం, దోమల సమస్య పెరగడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వారు వివరించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి విషయం తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం సంబంధిత అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, భవాని నగర్‌లో కొత్త డ్రైనేజీ పైపుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించడం తన బాధ్యతగా భావిస్తూ, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం అందించడంలో కట్టుబడి ఉన్నామని నెమలి అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ వాసులు, మల్లాపూర్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ వుండం శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొయలకొండ రాజేష్, హరికృష్ణ, పవన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయం కోసం యువత నడుము బిగించాలి
## - అంబెద్కర్ యూత్ అధ్యక్షులు శ్యాలేష్





**డిండి. సాక్షం న్యూస్ :** భారతరత్న గౌరవ శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయలను ప్రజలు, యాత్ ఆదర్శశీగా తీసుకోవలని అంబెద్కర్ సంఘము అధ్యక్షలు బోల్యే సైలెష్ పిలుపునిచ్చారు. అయన మంగళవారం అంబెద్కర్ జయంతి సందర్భంగా డిండి మండల కేంద్రంలో ఆ మహనీయునికి నివాళులు అర్పిస్తూ, గ్రామంలో పెద్ద ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బశీగా ఎరుపాటు చేసిన కార్యక్రమం లో వక్తలు అట్లాడుతూ దేశానికి అంబెద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్. ఐ. బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ నల్లగశీతుల రవి, ఎ టి కృష్ణ, గిరామోని శ్రీను, సాలయ్య, బాధమిని శ్రీను, రాధికా, శ్రీను, తదితరులు పాలుగోన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎస్సై నాగేంద్రబాబు

**దేవరకొండ: నేరేడుగోమ్ము: ఏప్రిల్ 14 (సాక్ష్యం)** అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తపెల్లి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎస్సై నాగేంద్రబాబు ఈ సందర్భంగా. సబ్ ఇన్స్పెక్టర్. నాగేంద్రబాబు మాట్లాడుతూ. ప్రతి వాహనదారుడు తన వ్యక్తిగతంగా బాధ్యతగా గుర్తించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని అన్నారు. నల్గొండ .ఎస్పీ. ఆదేశాల మేరకు, ఈ రోజు ' ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ఈ కార్యక్రమం యొక్క రెండవ రోజున .కొత్తపల్లి సర్పంచ్ 50 మంది ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు . రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో. ఎస్సై నాగేంద్రబాబు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి. పోలీస్ సిబ్బంది. గ్రామ సర్పంచి. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆర్రైవ్ -అలైవ్ 2026 కార్యక్రమంలో
# భాగంగా రెండవ రోజు రోడ్డు భద్రతా ప్రతిజ్ఞలో పాల్గొన్న జిల్లా ఎస్పీ









**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (ఏప్రిల్ 14):** మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆర్రైవ్ – అలైవ్ 2026 కార్యక్రమం రెండవ రోజు గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు హెల్మెట్లు ధరించి ఎస్పీ డా. శబరీష్ కు పుష్పగుచ్చాం తో స్వాగతం పలికారు .అనంతరం గూడూరు అంబేద్కర్ సెంటర్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి హాపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు కలిసి రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇంటినుంచి బయటకు వెళ్లే ప్రతి వ్యక్తి తన కుటుంబ సభ్యుల గురించి ఆలోచిస్తూ జాగ్రత్తగా వాహనం నడపాలని, ట్రాఫిక్ పోలీసులు ఉన్నా లేకపోయినా నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, డిఎస్పీ అడ్మిన్ గంద్రతి మోహన్, గూడూరు సీఐ విజయ్ కుమార్, ఎస్. ఐ గిరిధర్, స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం
## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
### – బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు పోలీస్ అధికారులు





**హనుమకొండ 14 ఏప్రిల్ (సాక్ష్యం)** ప్రతి వాహనదారుడు తన వ్యక్తిగత బాధ్యతగా గుర్తించి బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజైన నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంతి ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యువత వేగంగా వాహనాలు నడపటంతో పాటు మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు యువతకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య తీవ్రస్థాయిలో ఉందని, రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య, ప్రస్తుతం జరిగిన హత్యల సంఖ్య కన్న తొమ్మిది రెట్లు అధికమని. ముఖ్యంగా ఈ రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ఎంతో భవిష్యత్తు వున్న యువత మరణిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం యువత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడమేనని, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, " నో హెల్మెట్ నో ఎంట్రీ " నినాదంతో పాటు రోడ్డు నివారణకై చేపట్టాల్సిన చర్యలు గ్రామాల్లో గ్రామస్తులు తీర్మానాలు చేసుకోవడతో పాటు వరంగల్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 451 గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థాలకు చేరుకోవాలని సీపీ తెలిపారు. అంతకు ముందు పోలీస్ కమిషనర్తో పాటు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, హన్మకొండ ఏసీపీ లు సత్యనారాయణ, నర్సింహారావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, హన్మకొండ, సుబేదారి, కేయుసి ఇన్స్ స్పెక్టర్లు శివకుమార్, రంజిత్ కుమార్, రవికుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుట్టలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు
## - ఘనమైన నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య




**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్.** యాదగిరిగుట్ట పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు. అంబేద్కర్ గారి విగ్రహానికి పులామాల వేసి ఘనంగా నివాళులర్పించారు..ఆ తర్వాత రోడ్డు భద్రత లో భాగంగా అవగహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ..బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ గారు. చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి, భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్ప కృషి. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది. "విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం. ప్రభుత్వం కూడా అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా పేదలు, దళితులు, బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది. యువత అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువులో ముందుండి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి. సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి. చివరగా, మనమందరం కలిసి అంబేద్కర్ గారి ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ, గుట్ట మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిండి మండలంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను
# 100 పడకల ఆసుపత్రిగా ప్రకటించాలి: తూశీ బుచ్చిరెడ్డి



**డిండి. సాక్షం న్యూస్ :** మండలంలోని కేంద్రం లోని జాతీయ రహదారిపై ఉన్నటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఆసుపత్రిగా ప్రకటించాలని సిపిఐ డిండి మండల పక్షాన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మంగళవారం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించినటువంటి ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.బుచ్చిరెడ్డి సిపిఐ విరాళాల సేకరణలో పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి డిండి మండల కేంద్రం శ్రీశైలం హైద్రాబాద్ జాతీయ రహదారిపై ఉన్నప్పటికీ అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రిలో సౌకర్యాలు లేక మండలంలోని ప్రజలు మరియు ప్రమాదానికి గురి అయినటువంటి ప్రజలకు తగిన చికిత్స లేకపోవడంతో మార్గం మధ్యలోనే ప్రాణాలు పోతున్నాయి. శ్రీశైలం హైద్రాబాద్ జాతీయ రహదారిపై డిండిలో ఉన్నటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఆసుపత్రిగా ప్రకటించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు సంబంధించిన అన్ని చకప్ లకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండీ మైనోద్దీన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి, వడ్డెమాను లచ్చయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కొత్తగొల్ల చిన్న జంగయ్య, బాత్క అంజయ్య, మాడ్గుల శ్రీను, కొత్తగొల్ల నడిపి జంగయ్య, ఎండీ మైనోద్దీన్, నల్లగాజు వెంకటయ్య, రాజేందర్ రెడ్డి, రమేష్, వెంకటయ్య, వేముల శ్రీను, తాటికొండ శ్రీను, భారతమ్మ, ఎల్లమ్మ, లక్ష్మయ్య శ్రీకృష్ణ, కుమ్మరి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్
# సెన్సార్ బోర్డు సభ్యులుగా మెరుగు మధు నియామకం



హైదరాబాద్, ఏప్రిల్ 14 : కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్సీ) హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయానికి అడ్వైజరీ ప్యానెల్ సభ్యులుగా భువనగిరికి చెందిన మెరుగు మధును నియమిస్తూ సీబీఎఫ్సీ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి డా. రాహుల్ గోవిల్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ నం. ఎం-11019/1/2025-డిఓ(ఎఫ్ సి) ద్వారా ఈ నియామకం జరిగినట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ నియామకం మూడు సంవత్సరాల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అడ్వైజరీ ప్యానెల్ సభ్యులకు సంబంధించిన మార్గదర్శకాలు, సూచనలు, బయోడేటా ఫారమ్ తదితర వివరాలు కూడా అందజేశారు. ఈ నియామకం సినీ రంగానికి సంబంధించి ముఖ్య బాధ్యతగా భావిస్తూ ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మెరుగు మధు మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాచారం సర్కిల్‌లో
# ఘనంగా 135వ జయంతి ఉత్సవాలు

– పలు ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మల్లెల నర్సింగ్ రావు





ఉప్పల్, ఏప్రిల్ (సాక్ష్యం) 135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నాచారం డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. రాఘవేంద్ర నగర్ అంబేద్కర్ భవన్ ,బాబా నగర్, నాచారం విలేజ్, నాచారం వార్డ్ కార్యాలయం, ఎర్రగుంట వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళు లర్పించిన సీనియర్ బిజెపి నాయకుడు మేడ్చల్ అర్బన్ ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. మహిళలకు సమాన హక్కు ఆస్తిలో సమాన వాటా ఉండాలని వారు పోరాటం చేశారని ప్రతి ఒక్కరికి న్యాయం కలిగేలా మహిళల కోసం ప్రధానంగా ఓటు హక్కు ఇతర అంశాలపై పోరంట చేసిన గొప్ప నాయకుడన్నారు. రాజ్యాంగ నిర్మాత ఒక కులానికి చెందినవాడు కాదు సంపన్న కులానికి చెందినవాడని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## తార్నాక సండే మార్కెట్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా
# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు





సికింద్రాబాద్, ఏప్రిల్ 14 (సాక్ష్యం): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తార్నాక సండే మార్కెట్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండెల్లి మధుకర్, జింకల మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. అనంతరం పద్మారావు గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యాభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రామేశ్వర్ గౌడ్, శివ, యాదగిరి, రాకేష్, అరుణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## అంబేద్కర్ సేవలు దేశానికి
# మార్గదర్శకం: రామచందర్ రావు





సికింద్రాబాద్, ఏప్రిల్ 14 (సాక్ష్యం): భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా లాలాపేట చౌరస్తాలో ఆయన విగ్రహానికి బీజేపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల సారంగపాణి, పోచయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొన్నె సంపత్, సుక్క గణేష్ ముదిరాజ్, వీరన్న, ప్రకాష్ గౌడ్, అనూష, యు. మల్లేష్, అనిత, రాము వర్మ, శ్రీనివాస్ చారి, గునిగంటి కేదారి, కరుణాకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## (ఎఐఎస్‌బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్
# నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులుగా సాయికిరణ్ గౌడ్ నియామకం

– (ఎఐఎస్‌బి) నియామక పత్రాని అందచేస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి బైరాపూర్ రవీందర్ గౌడ్



నారాయణఖేడ్ : ఏప్రిల్ 14( సాక్ష్యం న్యూస్) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ (ఏ .ఐ .ఎస్ .బి ) నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులుగా తుర్కాపల్లి గ్రామనికి చెందిన సాయికిరణ్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఏనుకున్నట్లు (ఏ .ఐ .ఎస్ .బి ) ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి బైరాపూర్ రవీందర్ గౌడ్ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులుగా నియామకం అయినా సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు సంక్షేమ హాస్టళ్ళను పటిష్టం చేస్తూ విద్యార్థులు ఎదుర్కోంటున్న సమస్యలను వెలికితీసి విద్యార్థులకు పరిష్కారం అయేలా కృషి చేస్తాను అని ఆయన అన్నారు.(ఏ .ఐ .ఎస్ .బి ) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ విద్యార్థి సంఘాని మరింత ముందుకు తీసుకెళ్లడానికి విద్యార్థులతో కలిసి పని చేస్తాను అని ఆయన అన్నారు.ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను నాకు అప్పగించిన (ఏ .ఐ .ఎస్ .బి ) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి రాజు గౌడ్ గారికి ఒ (ఏ .ఐ .ఎస్ .బి ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్ గారికి ఒ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి బైరాపూర్ రవీందర్ గౌడ్ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో (ఎ. ఐ. ఎస్. బి ) నాయకులు జగదీష్ చారి,సిద్ధ రెడ్డి,పృద్విరాజ్ గౌడ్,శివకుమార్,రామా గౌడ్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత

– రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





మంచిర్యాల జిల్లా ప్రతినిది, ఏప్రిల్ 14(సాక్ష్యం): రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అలీప్ సంస్థ సంయుక్త కార్యదర్శి కవిత రాజేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, రాంప్ ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసీం, చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినీత్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ కు 400 కుట్టు మిషన్లను కేటాయించి మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని, కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, ఇదే తరహాలో భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని, పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళ రిజర్వేషన్ పొందుపరిచారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కుటుంబ యజమానిగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డు అందించి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా దాదాపు 3 వేల కోట్ల రుణ సదుపాయం కల్పించి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మిషన్లను అందించడం జరిగిందని, అర్హత కలిగి కుట్టు మిషన్ రానివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. రుణం పొందిన సంఘాల మహిళలు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మళ్లీ రుణం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, వివిధ రకాల వ్యాపారాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన 15 రోజుల శిక్షణ కార్యక్రమంలో అందించిన శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ మండలం సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటులో భాగంగా సోమనపల్లిలో చేపట్టిన పాఠశాల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జూనియర్, సీనియర్ విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలు, అంతర్గత రహదారులు, విద్యుత్ సరఫరా ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాల నిర్మాణంలో 3 బదిలీలలో పనులు చేయించాలని, 400 మంది కార్మికులతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్మాణానికి కావలసిన సామాగ్రి, ఇసుక ఇతర అన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఈనెల 28వ తేదీ నుండి జూన్ 28వ తేదీ వరకు పాఠశాలకు సంబంధించి అన్ని పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల సముదాయం సంబంధిత పటాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం





ఉప్పల్, ఏప్రిల్ 14 (సాక్ష్యం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నాచారం ప్రాంతంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నాచారం అంబేద్కర్ విగ్రహం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రపంచానికి ఆదర్శమని తెలిపారు. జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించిన సంతోష్ రెడ్డిని అభినందించారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల కుటుంబాలు సైనిక నేపథ్యంతో ఉన్నాయని గుర్తుచేశారు. తాను కూడా సైన్యంలో సేవలందించిన వ్యక్తినని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాచారం అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా
# పీజేఎంఆర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





ఉప్పల్, ఏప్రిల్ 14 (సాక్ష్యం): భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నాచారంలోని పీజేఎంఆర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## సిపీఎస్ ఉద్యోగులకు
# స్ఫూర్తి అంబేద్కర్ ఆశయాలే

మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం( ఏప్రిల్ 14) సామాజిక న్యాయం,సమానత్వం కోసం పోరాడిన మహనీయుని



ఆశయాలను మనసా, వాచా, కర్మణా పాటిద్దాం.సిపీఎస్ రద్దు పోరాటంలో అంబేద్కర్ గారి స్ఫూర్తితోలి ముందుకు సాగుదాం. హక్కుల సాధనలో, ఉద్యమ జ్వాలను రగిలిద్దాం.ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన సిపిఎస్ మ మహ తరిమికొట్టి పాత పెన్షన్ విధానాన్ని సాధించు కుందాం అని ప్రదాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సాక్షిగా నినాదాలతో అంబేద్కర్ జయంతిని 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలను పూలమాలలు వేసినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ముబిన్ అహ్మద్. అవునురి రవి,జిల్లా అధ్యక్షులు పూసపాటి నాగముని కోశాధికారి కొప్పుల నాగరాజు మండల బాధ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దాచేపల్లి వీర శేఖరయ్యాని పరామర్శించిన
# ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



సూర్యాపేట జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం ( ఏప్రిల్ 14) :తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలంలోని జలాల్ పురం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి వీర శేఖరయ్యా ని పరామర్శించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య,డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగనంద చార్యులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి పాలకుర్తి రాజయ్య,తిరుమలగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ తదితరులున్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 14(సాక్ష్యం);** చిట్యాల మండలం బొంగోని చెరువు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన కాలనీవాసులు అనంతరం మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం మూక్‌నాయక్ పత్రికను ప్రారంభించారు, బహిష్కృత హితకారిణి సభ'ను స్థాపించారు. మహాద్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సమరసత కోసం పోరాడారు. స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగుల రాములు,కట్ట రవి, గుండమ్మల లింగయ్య, గంగుల మల్లయ్య, యనమల యాదగిరి, గంగుల నరసింహ, గుండుమల్ల యాదయ్య, గుండుమల్ల నరేష్, గుండుమల్ల మల్లేష్, గంగుల వెంకన్న,కట్ట యాదమ్మ, గంజి ముత్తమ్మ, ఏపూరి నవనీత, గంగుల స్వప్న, కట్ట సత్యనారాయణ, గంగుల నవనీత సన్ని తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**చండూర్ (సాక్ష్యం )ఏప్రిల్ 14.** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగ బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని చండూరు మెయిన్ సెంటర్ లో దళిత, మాదిగ సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి చిన్నతనంలో బడికిదూరంగా ఉ ంటూ అంటరానితనంతో పాటుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడని, అయినా మొక్కవోని ధైర్యంతో దేశంలో కాకుండా విదేశాలకు వెళ్ళి బారిష్టర్ తో పాటు ఎన్నో ఉన్నత చదువులు అభ్యసించి పట్టాలందుకున్నారని, స్వతంత్ర భారతదేశానికి మొదటి న్యాయశాఖామంత్రిగా సేవలందించారని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అతిపెద్ద లిఖిత భారత రాజ్యాంగం నిర్మాతగా దేశానికి దిక్సూచిగా సబ్బండ వర్ణాలకు సమసమానత్వం, సామాజిక న్యాయం, సమాన హక్కులు కల్పించి బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవంగా, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అంటూ జై భీం నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నిస్వార్థంగా నిరుపేదల సేవలో తరించాలని ఆకాంక్షించారు. భావితరాల విజ్ఞానం కోసం విద్యను ప్రోత్సహించాలని, ప్రతి కుటుంబంలోని పిల్లలని ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఖ్యవేదిక కో ఆర్డినేటర్ అన్నెపర్తి యాదగిరి, నాయకులు ఇరిగి వెంకటేశం, కురుపాటి గణేష్, ఇరిగి ఆంజనేయులు, నల్లగంటి రమేష్, ఆకారపు యేసు, ఇరిగి చరణ్, ఇరిగి శంకర్, కురుపాటి శంకర్, పోలె సురేష్, ఇరిగి లక్ష్మయ్య, ఇరిగి రామకృష్ణ, కాశమల్ల అనిల్, బుషిపాక శంకర్, తిప్పర్తి అశోక్, బుషిపాక విజయ్, కురుపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

– నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో

మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు, ఏడవ వార్డులలో వేడుకలు





**కోదాడ ఏప్రిల్ 14,( సాక్ష్యం)** మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు, అధికారులు, యూత్ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా సామాన్యుడికి హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చైతన్య నాయక్, ఉదయశ్రీ హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్ సైదా నాయక్, నువ్వు చైతన్య యూత్ నాయకుడు నాగేంద్ర,ఉద్యోగ సంఘ ప్రతినిధులు రఘు నాయక్, హాస్టల్ వార్డెన్ పద్మ,సైదులు నాయక్, మనిరామ్, జగ్గు నాయక్, నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిప్రసాద్, గోబ్రా నాయక్, గోపి నాయక్, సీతారామ్ సింగ్, రిటైర్డ్ ఆర్డీవో శివాజీ నాయక్, రవి నాయక్, మోహన్ రావు, గాంధీ, రాము, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు







**కోదాడ ఏప్రిల్ 14, (సాక్ష్యం)** తోగర్రాయి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలకు ముగ్గులు పోటీలు, మహిళలకు రిక్రియేషన్ గేమ్స్, భారత రాజ్యాంగంపై టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో అన్నదానం, ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య, ఉప సర్పంచ్ అమరబోయిన ఉమా శ్రీనివాస్, బెజవాడ శ్రావణ్ , రేమిడి జానకీరాం రెడ్డి దేవాలయ కమిటీ ఛైర్మన్ పగిడిమర్రి మదన్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ పల్లె శ్రీను , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, చెడపంగు రవికుమార్, బాలేబోయిన వేలాద్రి టిఆర్ఎస్ నాయకులు, వార్డు మెంబర్లు కొండపల్లి నాగమణి, కుక్కడపు చిన్న వీరయ్య, బాలేబోయిన నరేష్,పోతురాజు నాగేశ్వరరావు, ఆర్టిఐ మండల అధ్యక్షులు బాలేబోయిన రామారావు, మాజీ అధ్యక్షులు మంద శంబయ్య, స్వేరోస్ మాజీ అధ్యక్షులు యలమర్తి వెంకటేశ్వర్లు, నేలమర్రి యాకోబు, యూత్ అధ్యక్షులు దాసరి నాగేంద్ర బాబు, కొండపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్** యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి అర్చకుడు ధరూర్ వినయ ఆచార్యులు, పరిచారక మరిగంటి అభినవాచార్యులు ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా డా బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

– ఘన నివాళ్ళర్పించిన దళిత, ప్రజా సంఘాల నాయకులు



**ఏటూరునాగారం, ఏప్రిల్ 14, (సాక్ష్యం) ;** మండల కేంద్రంలో డా,, బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం జాతీయ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్నికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ మాట్లాడుతూ అంబేద్కర్‌ను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సరైనది కాదన్నారు.అంబేద్కర్ అంటే రాజ్యాంగం మాత్రమే కాదు, సమానత్వం హక్కులు న్యాయం అనే భావజాలం" మహిళల హక్కులు, కార్మికుల హక్కులు, కనీస వేతనాలు, 8 గంటల పని విధానం అని స్పష్టం చేశారు.దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండటానికి కూడా అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు.అంబేద్కర్ అన్ని వర్గాల నాయకుడు,రాజ్యాంగం పై పూర్తి అవగాహన అవసరమన్నారు.గ్రామీణ పాఠశాలలను అభివృద్ధి చేయాలి, సమానత్వ సమాజం లక్ష్యం.8వ, 9వ తరగతి నుంచే రాజ్యాంగ పాఠాలు చేర్చాలి.ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండాభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కేవలం ఒక కుల నాయకుడిగా చూడటం తగదని స్పష్టం చేశారు."అంబేద్కర్ కులానికి మాత్రమే నాయకుడు కాదు, సమాజానికే మార్గదర్శి" అని పేర్కొన్నారు. అంబేద్కర్ అంటే కేవలం రాజ్యాంగం మాత్రమే అని భావిస్తే, మనం భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు.దళితుల కోసం పోరాటం చేసినప్పుడు అది ఒక వర్గ సమస్య కాదని, ప్రతి మహిళ సమస్యగా భావించాలన్నారు. అలాగే కార్మికుల కోసం నిలబడినప్పుడు అది కుల సమస్య కాదని, ప్రతి శ్రామికుడి హక్కుల కోసం పోరాటమని వివరించారు.అంబేద్కర్ ఆలోచనలు దేశ ఆర్థిక బలంఅంబేద్కర్ ప్రవేశపెట్టిన సమానత్వం, ప్రాపర్టీ హక్కులు, 8 గంటల పని విధానం, కనీస వేతనాలు వంటి అంశాలు దేశంలోని ప్రతి పౌరుడికి వర్తించేలా ఉన్నాయని తెలిపారు.భారత ఆర్థిక వ్యవస్థ బలంగా నిలబడటానికి అంబేద్కర్ ఆలోచనలే పునాది అని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు.విద్యలో రాజ్యాంగం తప్పనిసరి చేయాలిపాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు భారత రాజ్యాంగం, హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.8వ, 9వ తరగతుల నుంచే రాజ్యాంగ అంశాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే, తప్పులు చేయకుండా సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.గ్రామీణ విద్యాభివృద్ధికి పిలుపుగ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మోడల్ స్కూల్స్, గురుకులాల విస్తరణ ద్వారా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణపై నిలిచినవని, ఆయన మార్గంలో నడవడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు వేల్పుల సమ్మక్క. మదరీ పద్మ. ఉద్యోగుల సంఘం నాయకులు గంపల నర్సయ్య. బీసీ సంఘం నాయకురాలు గికురు భాగ్య. మాల మహానాడు నాయకులు గద్దల సత్యం. మదరీ నర్సింగరావు. షానపూరి రామకృష్ణ. దాసరి కృష్ణా. కర్రి రవి కుమార్.తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట నల్లచేరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్..** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్లచెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పారుతుండటంతో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్లచెరువు నిండిపోవడం వల్ల పట్టణంలోని ప్రధాన మురికి కాలువ పూర్తిగా ప్రక్షాళనకు లోనై, స్వచ్ఛమైన కాలువగా మారుతుందని తెలిపారు. దీనివల్ల పట్టణంలో పరిశుభ్రత పెరుగుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తోగర్రాయి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కోదాడ ఏప్రిల్ 14, (సాక్ష్యం)** తోగర్రాయి గ్రామంలో యంగ్ అచివర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వచించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ లిక్కీ గుర్వమ్మ వెంకటయ్య, దేవాలయ ఛైర్మన్ మదన్, కోదాడ రాజ సెల్ అధ్యకుడు పులి సులోచనారావు,8 వార్డు మెంబర్ కొండపల్లి నాగమ్మ లచ్చయ్య,9 వార్డు మెంబర్ వీరయ్య,10 వార్డు మెంబర్ పులి సంధ్య, యలమర్తి వీరబాబు, యలమర్తి ఆదాశీ,మంద శం బయ్య ,మంద సాయి, యలమర్తి సురేష్, యలమర్తి వెంకటరత్నం, యలమర్తి మైసయ్య, దేవపంగు నాగరాజ్, యలమర్తి బాబు, కొండపల్లి వెంకట్ పాల్గొన్నారు.

## బాప్టిస్ట్ చర్చిలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడకలు





**కోదాడ ఏప్రిల్ 14,( సాక్ష్యం)** కోదాడ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పట్టణ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు యేసయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రిస్టియన్ కోఆప్షన్ వంటపాక జానకి ఏసయ్య గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు జగ్గు నాయక్, నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ రామారావు, సెక్రటరీ కొర్నేలీ, టౌన్ అధ్యక్షులు సైమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, పౌలు చారి,అనంతగిరి ప్రెసిడెంట్ రాజేష్, యూత్ ప్రెసిడెంట్ సురేష్, శామ్యూల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏను గాలికొదిలి నట్లేనా?

– రాజు లేని రాజ్యంగా మారిన పాలన









**ఏటూరునాగారం, ఏప్రిల్ 14, (సాక్ష్యం) ;** గిరిజనుల అభివృద్ధి కోసం నెల కొల్పిన ఐటిడిఏ ను గాలికొదిలేసినట్లేనా అని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.చాలా కాలంగా గిరిజనుల అభివృద్ధిని అధికారులు పట్టించుకోవడం లేదని గ్రీవెన్స్ లో వినతులు సమర్పించి తిరిగి ఇండ్లకు వెళ్ళే విదంగా నడుస్తుంది పాలనా విదానమని ఆరోపణలస్తున్నాయి. ప్రస్తుతం ప్రాజెక్ట్ అధికారి లేక పోవడంతో కార్యాలయం రాజు లేని రాజ్యంగా మారిందనె విమర్శలు వస్తున్నాయి. పీఓ ఉన్నప్పుడె అధికారులు ఇష్టారాజ్యంగా నడుచుకున్నారని ఆరోపణలున్నాయి ఇప్పుడు ఎవరు అడిగే వాళ్ళు లేకపోవడంతో ఇంచార్జిగా ములుగు కలెక్టర్ తీసుకున్నారు. జిల్లా కార్యాలయంలోనే బిజీగా ఉండే కలెక్టర్ ఐటిడిఏను ఏం చూస్తారు, గ్రీవెన్స్ డేలో వారం వారం గిరిజనులు ఇచ్చే అర్జీలు పేరుకే స్వీకరిస్తున్నారు తప్పా వాటి పరిష్కారాలు శూన్యం అని ఆదివాసీలంటున్నారు. గిరిజన గ్రామాల ప్రజలు ఇచ్చిన అర్జీలు రెండు నెలలుగా పరిష్కారానికి నోచుకోక బాదితులు ఇచ్చిన పిర్యాదులు బుట్ట దాఖలలౌతున్నాయి. ఇదిలా ఉండగా ఐటిడిఏ కు ఇప్పటికి పీఓ ను నియమించ లేదు ప్రభుత్వం ఈ కార్యాలయాన్ని గాలికి వదిలేసినట్టుందని గిరిజన సంఘాల నాయకులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. గిరిజనుల బతుకులు బలి పశువులుగా అయినట్లే అంటున్నారు, కనీసం స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క ఆదివాసి బిడ్డ ఐనా ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనె ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి శాశ్వత ఐఏఎస్ పీ ఓ ను నియమించి గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించాలని గిరిజన సంఘ నేతలు కోరుతున్నారు.

## రామలక్ష్మి పుర గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**కోదాడ ఏప్రిల్ 14,( సాక్ష్యం )** మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి తులసమ్మ కన్నా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నెం పాపిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి, ప్రజలకు సమాన హక్కులు కల్పించి దేశాన్ని ప్రపంచ దేశాలకు సమానంగా నిలిపారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతారాములు, దేవాలయ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, కార్యదర్శి బాలరాజు, వార్డు సభ్యులు సుజాత, పాపయ్య, అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది కొండలు, వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్క్ ఉచిత పాలిటెక్నిక్, టిజి ఆర్జెసి కోచింగ్ ప్రారంభం



**కోదాడ, ఏప్రిల్ 14, (సాక్ష్యం)** అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్, టీజీ ఆర్జెసి కోచింగ్ సెంటర్ ను స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో ఆస్క్ అధ్యక్షురాలు బల్లూరి స్నేహ దుర్గయ్య మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, షేకు శ్రీనివాసరావు , బల్లూరి దుర్గయ్య, మాతంగి ప్రభాకర్ రావు, యలమర్తి శౌరి, పులి వెంకటేశ్వర్లు, బొడ్డు .హుస్సేన్, కాసాని శ్రీనివాస్ గౌడ్, కుదుముల స్వామి దాసు,శ్రీనివాస్ రెడ్డి, నందిపాటి .సైదులు, అమరబోయిన వెంకటరత్నం, చేకూరి రమేష్, మేళ్లచెరువు వీరభద్రం, గంధం బుచ్చారావు, చెరుకుపల్లి కిరణ్, మాతంగి సురేష్, కనుకు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రాజస్థాన్‌పై వ్యూహం

# బాగా పనిచేసింది

## సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ఇషాన్ కిషన్

సన్‌రైజర్స్ హైదరాబాద్ తాత్కాలిక సారథి ఇషాన్ కిషన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకుని, కేవలం ఫీల్డర్‌గా మైదానంలో ఉండాలని నిశ్చయించుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ మార్పు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడమే కాకుండా, బౌలర్లతో కమ్యూనికేషన్ సమస్యను కూడా తీర్చిందని ఆయన వెల్లడించాడు. సాధారణంగా ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజాలు వికెట్ల వెనుక ఉండి జట్టును అద్భుతంగా నడిపించేవాడు. అయితే తాను ధోనీని కాదని, వికెట్ కీపింగ్ చేస్తూ బౌలర్లను నియంత్రించడం తనకు సవాలుగా మారుతోందని ఇషాన్ కిషన్ నిజాయితీగా ఒప్పుకున్నాడు. కీపింగ్ గ్లౌజులు ధరించినప్పుడు బౌలర్ల వద్దకు వెళ్లి ప్రణాళికలు చర్చించడానికి సమయం సరిపోవడం లేదని, దీనివల్ల క్షేత్రస్థాయిలో కొంత గందరగోళం నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. అందుకే సలీల్ అరోరాకు కీపింగ్ బాధ్యతలు అప్పగించి, తాను ఫీల్డింగ్‌లో ఉంటూ బౌలర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపాడు. పాట్ కమిన్స్ గైర్హాజరీలో జట్టును నడిపిస్తున్న ఇషాన్, ఫీల్డర్‌గా ఉండటం వల్ల బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం సులభమైందని తెలిపాడు. "కెప్టెన్‌గా బౌలర్లతో మాట్లాడటం చాలా ముఖ్యం. ఫీల్డింగ్‌లో ఉంటే వారు ఏ బంతి వేయాలనుకుంటున్నారో చర్చించి, దానికి అనుగుణంగా ఫీల్డింగ్ సెట్ చేయవచ్చు. రాజస్థాన్‌పై ఈ వ్యూహం బాగా పనిచేసింది" అని మ్యాచ్ అనంతరం ఇషాన్ పేర్కొన్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే పద్ధతిని కొనసాగించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశాడు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ త్వరగా అవుట్ అయినప్పటికీ, ఇషాన్ కిషన్ 91 పరుగులతో బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. జట్టు బ్యాటింగ్ సామర్థ్యంపై ఆయన ధీమా వ్యక్తం చేశాడు. "మా జట్టులో ప్రతి మ్యాచ్‌లోనూ 200 పైగా పరుగులు చేసే సత్తా ఉంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఒకసారి కుదురుకుంటే జట్టు స్కోరును 260 నుంచి 270 వరకు తీసుకెళ్లగలడు. అందుకే అతడిని తన సహజ సిద్ధమైన ఆటను ఆడనిస్తున్నాం. తర్వాతి మ్యాచ్‌లో అతను మరింత కసితో ఆడతాడని నమ్ముతున్నాను" అని ఇషాన్ వివరించాడు. కెప్టెన్సీ భారంతో బ్యాటింగ్ లేదా ఫీల్డింగ్‌లో ఇబ్బంది పడకుండా, జట్టు గెలుపు కోసం తన వ్యక్తిగత బాధ్యతలను మార్చుకోవడానికి సిద్ధపడటం ఇషాన్ కిషన్ పరిణతికి నిదర్శనం. ఈ కొత్త వ్యూహం సన్‌రైజర్స్‌కు ఈ సీజన్‌లో మరిన్ని విజయాలను అందిస్తుందో లేదో వేచి చూడాలి.

### రియాన్ పరాగ్‌పై కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రియాన్ పరాగ్ ఫోజు కొట్టడం తప్ప రాణించింది ఏం లేదని మండిపడ్డాడు. కెప్టెన్‌గా.. బ్యాటర్‌గా అతను దారుణంగా విఫలమయ్యాడని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 57 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. వరుసగా నాలుగు విజయాల తర్వాత తొలి ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా



మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్.. రియాన్ పరాగ్ చెత్త కెప్టెన్సీతోనే రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. 'రియాన్ పరాగ్ జట్టులో ఫోజు కొట్టడానికే ఉన్నాడు. స్టైల్‌గా బ్యాటింగ్‌కు వచ్చి త్వరగా ఔటయ్యాడు. ప్రెజెంటేషన్ వేడుకలో మాట్లాడి వెళ్లిపోయాడు. అంతా ఫోజు కొట్టడం తప్పా మరేమీ చేయలేదు. జడేజా వంటి సీనియర్ బౌలర్‌కు బౌలింగ్ ఇవ్వలేదు. ఎందుకని అడిగితే.. రవి బిష్ణోయ్‌నే సన్‌రైజర్స్ బ్యాటర్లు చితక్కొట్టారని, లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మెరుగ్గా ఆడుతుండటంతో బౌలింగ్ ఇవ్వలేదని చెప్పాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్.. లెఫ్టార్మ్ బ్యాటర్‌కు బౌలింగ్ చేయకూడదనే రూల్ ఏమైనా ఉందా? ఇది అసంబద్ధం.సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. ముఖ్యంగా ప్రఫుల్ హింగే తొలి ఓవర్‌లోనే మ్యాచ్‌ను ముగించాడు. ఇషాన్ కిషన్ కెప్టెన్సీ కూడా చాలా బాగుంది. వారికి నలుగురు యువ బౌలర్లున్నారు. వారితోనే రాజస్థాన్ రాయల్స్‌ను ఆలౌట్ చేశారు.

### టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ!?

ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల విధ్వంసం సృష్టిస్తున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ త్వరలోనే టీమిండియా జెర్సీని ధరించబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం.. జూన్‌లో జరగనున్న భారత ఐర్లాండ్ పర్యటనకు వైభవ్ సూర్యవంశీ ఎంపికయ్యే అవకాశం ఉంది. ఈ పర్యటనలో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేస్తే.. భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అత్యంత చిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించనున్నాడు. సెలెక్టర్లు ఇప్పటికే వైభవ్ సూర్యవంశీ పేరును షార్ట్‌లిస్ట్ చేసినట్లు బీసీసీఐ వర్గాలు ధ్రువీకరించాయి. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ భాగం కానున్నాడు. ఈ మ్యాచ్‌లు జూన్ 26, 28 తేదీలలో బెల్ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో జరగనున్నాయి. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే ఈ సిరీస్ నిర్వహించనున్నారు. ఐపీఎల్‌లో వైభవ్ చూపుతున్న అసాధారణ ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు, అతనికి అంతర్జాతీయ స్థాయిలో అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఆడిన 12 మ్యాచ్‌ల్లో 37.66 సగటుతో 452 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 228.28గా ఉండటం గమనార్హం. కేవలం ప్రస్తుతం సీజన్లోనే 5 మ్యాచ్‌ల్లో 200 పరుగులు సాధించి 263.15 స్ట్రైక్ రేట్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. జస్ప్రీత్ బుమ్రా వంటి మేటి బౌలర్‌ను ఎదుర్కొన్న మొదటి బంతికే సిక్స్ బాదడం, జోష్ హేజిల్‌వుడ్ వంటి విదేశీ పేసర్లపై ఆధిపత్యం చలాయించడం వైభవ్ ప్రత్యేకత. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో వైభవ్ డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐపీఎల్ కెరీర్‌లో మొదటి వైఫల్యం. ఈ క్రమంలోనే మాజీ క్రీడాకారుడు సైమన్ డల్ వైభవ్‌కు ఓ ముఖ్యమైన హెచ్చరిక చేశాడు. 15 ఏళ్ల వయసులో వచ్చే స్టార్‌డమ్, డబ్బు అతనిని తప్పుదోవ పట్టించకూడదని, మేనేజ్‌మెంట్ కంపెనీల స్వార్థానికి బలవ్వకుండా తన కెరీర్ సుదీర్ఘంగా సాగేలా చూసుకోవాలని సూచించాడు.



### ఏప్రిల్ 17న హైదరాబాద్‌కు ప్యాట్ కమిన్స్..

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో తీపి కబురు అందింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం ప్యాట్ కమిన్స్ త్వరలోనే జట్టుతో చేరబోతున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌పై ఘనవిజయంతో జోరు మీదున్న హైదరాబాద్‌కు, కమిన్స్ రాక మరిన్ని ఆశలను చిగురింపజేస్తోంది.గత కొంతకాలంగా వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న ప్యాట్ కమిన్స్, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, బుధవారం నాడు ఆయన అక్కడ ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నాడు. ఈ పరీక్షలో విజయం సాధిస్తే, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి పొంది నేరుగా భారత్‌కు బయలుదేరతారు. అంతా సవ్యంగా జరిగితే, ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం. గతేడాది జరిగిన యాషెస్ సిరీస్ తర్వాత కమిన్స్ మరే పోటీ క్రికెట్ ఆడలేదు. ఇటీవల జరిగిన 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా ఆయన దూరం కాగా, ఆస్ట్రేలియా జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు భారత్ వచ్చినప్పటికీ, వెన్నునొప్పి తిరగబెట్టడంతో చికిత్స నిమిత్తం మళ్ళీ స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. ఏప్రిల్ 2న కోల్‌కతాపై విజయం తర్వాత ఆయన జట్టును వీడి వెళ్లాడు. కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.





### సన్ రైజర్స్‌కు మరో భువీ దొరికేశాడు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో సోమవారం అద్భుతం చోటు చేసుకుంది. ఐపీఎల్ మొదలై ఇప్పటికే 18 ఏళ్లు పూర్తయ్యింది. ప్రస్తుతం 19వ సంవత్సరం నడుస్తుంది. ఈ 19 ఏళ్లలో ఇప్పటి వరకు నమోదు కానీ ఒక అద్భుతం సోమవారం జరిగింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన పోరులో సన్ రైజర్స్ హైదరాబాద్ యువ పేసర్ ఈ ఘనతను సాధించాడు. ఒకప్పుడు సన్ రైజర్స్ హైదరాబాద్‌కు బౌలింగ్ టీమ్ అనే పేరు ఉండేది. తక్కువ స్కోర్లను కూడా డిఫెండ్ చేసుకునే నైపుణ్యం ఉండేది. అయితే గత నాలుగైదేళ్ల కాలంలో పరిస్థితులు మారిపోయాయి. ఈ ఐపీఎల్ ఆరంభానికి ముందు వరకు కూడా లీగ్‌లో అత్యంత బలహీనమైన బౌలింగ్ ఏదంటే ప్రతి ఒక్కరు సన్ రైజర్స్ హైదరాబాద్ అని చెప్పారు. అందుకు తగ్గట్లే తొలి 4 మ్యాచ్‌ల్లోనూ సన్ రైజర్స్ ఆటతీరు కనిపించింది. తొలి 4 మ్యాచ్‌ల్లో 3 సార్లు సన్ రైజర్స్ హైదరాబాద్ 200కు పైగా పరుగులు చేసింది. అయితే కేవలం ఒక్కసారి మాత్రమే డిఫెండ్ చేసుకోగలిగింది. మిగిలిన 2 సార్లు ఓడింది. దాంతో సన్ రైజర్స్ హైదరాబాద్ 250 కొట్టినా గెలవదనే ప్రచారం మొదలైంది. అయితే రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన పోరుతో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్‌కు కొత్త ఊపు వచ్చింది.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన పోరు ద్వారా సన్ రైజర్స్ తరఫున ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు అరంగేట్రం చేశారు. ఈ ఇద్దరిని కూడా గతేడాది జరిగిన మినీ వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్ సొంతం చేసుకుంది. ఈ ఇద్దరు కూడా తమ డెబ్యూ మ్యాచ్‌లో డ్రీమ్ స్పెల్ వేశారు. ప్రఫుల్ హింగే అయితే తొలి ఓవర్లోనే 3 వికెట్లు తీశాడు. ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ మొదటి ఓవర్లో 3 వికెట్లు పడటం ఇదే తొలిసారి. ప్రఫుల్ హింగేలో మరో భువనేశ్వర్ కుమార్ ఛాయలు కనిపించాయి. బంతిని స్వింగ్ చేస్తున్నాడు. డెక్‌ను గట్టిగా హిట్ చేస్తున్నాడు. బౌన్స్‌ను రాబడుతున్నాడు. భువీలో లేని వేగం ప్రఫుల్ హింగేలో కనిపించింది. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్ తొలిసారి 140 కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేశాడు. తొలి మ్యాచ్‌లోనే ప్రఫుల్ హింగే 4 వికెట్లు తీసి ఔరా అనిపించాడు.ప్రఫుల్ హింగేలో మరో భువనేశ్వర్ కుమార్ ఛాయలు కనిపించాయి. బంతిని స్వింగ్ చేస్తున్నాడు. డెక్‌ను గట్టిగా హిట్ చేస్తున్నాడు. బౌన్స్‌ను రాబడుతున్నాడు. భువీలో లేని వేగం ప్రఫుల్ హింగేలో కనిపించింది. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్ తొలిసారి 140 కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేశాడు. తొలి మ్యాచ్‌లోనే ప్రఫుల్ హింగే 4 వికెట్లు తీసి ఔరా అనిపించాడు.మొన్నటి వరకు వీక్ అనుకున్న పేస్ బౌలింగ్.. ఇప్పుడు బలంగా కనిపిస్తుంది. రాజస్తాన్ రాయల్స్‌పై సన్ రైజర్స్ హైదరాబాద్ పేసర్ల బౌలింగ్‌ను చూశాకా.. అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇప్పుడు రండి రా చూస్కుందాం అంటూ సోషల్ మీడియాలో ఇతర జట్ల ఫ్యాన్స్‌కు సవాల్ విసురుతున్నారు.

## 19 ఏళ్ల ఐపీఎల్ హిస్టరీలో చరిత్ర సృష్టించిన ప్రఫుల్

అరంగేట్ర యువ పేసర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ అద్భుత ప్రదర్శనతో సొంతగడ్డపై ఆరెంజ్ ఆర్మీ అద్భుత విజయం నమోదు చేసింది. ఆల్‌రౌండ్ షోతో ప్రత్యర్థి రాజస్థాన్‌ను 57 పరుగుల తేడాతో చిత్తు చేసింది. 216 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అయితే సన్ రైజర్స్ సూపర్ విక్టరీ ఘనత ప్రఫుల్, సాకిబ్ కే దక్కుతుంది. ఐపీఎల్ కెరీర్‌లో ఆడుతున్న తొలి మ్యాచ్‌లోనే ఈ రేంజ్ ప్రదర్శన చేసిన ప్రఫుల్, సాకిబ్ అసలు ఎవరు అని ఫ్యాన్స్ నెట్టింట వెతుకుతున్నారు. 24 ఏళ్ల ప్రఫుల్ మహారాష్ట్రకు చెందిన బౌలర్. అతడు తన అరంగేట్ర ఐపీఎల్ మ్యాచ్‌లో తొలి ఓవర్లోనే మూడు వికెట్లు పడగొట్టి ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రఫుల్ హింగ్ ముఖ్యంగా ఫుల్ ఫామ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీతో సహా ధ్రువ్ జురెల్, ప్రిటోరియస్‌ను పెలియన్ చేర్చి, 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. గతంలో ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన సందర్భాలు ఉన్నాయి. కానీ, మూడు వికెట్లు పడగొట్టింది మాత్రం ప్రఫులే. సాకిబ్ హుస్సేన్ బిహార్‌కు చెందిన క్రికెటర్. గతేడాది జరిగిన మినీవేలంలో అతడిని సన్‌రైజర్స్ రూ.30 లక్షల కనీస ధరకు దక్కించుకుంది. 2024లో కేకేఆర్ సాకిబ్‌ను కొనుగోలు చేసినా బరిలో దింపలేదు.



దీంతో సాకిబ్ సత్తా చాటుకోవడానికి ఇన్నేళ్లు పట్టింది. గతేడాది జరిగిన డొమెస్టిక్ లీగుల్లో సాకిబ్ బుల్లెట్ లాంటి బంతులు సంధించి బ్యాటర్లకు వణుకు పుట్టించాడు. దీంతో సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ దృష్టిలో పడ్డాడు. ఇక ఐదో మ్యాచ్‌లో అవకాశం దక్కించుకున్న అతడు ఈ ఛాన్స్‌ను రెండు చేతులా అందింపుచ్చుకున్నాడు. అతడి టాలెంట్ ప్రపంచానికి చాటుకున్నాడు. ప్రస్తుతం ఈ ఇద్దరి పేర్లు క్రీడావర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయాయి. ఈ మ్యాచ్‌తో ప్రఫుల్, సాకిబ్ అరుదైన లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. ఐపీఎల్ అరంగేట్రంలోనే 4 వికెట్లు తీసిన భారత బౌలర్ల జాబితాలో నిలిచారు.

ఇప్పటిదాకా ఈ ఘనత ఐదుగురు బౌలర్లు సాధించారు. గతంలో షాదాబ్ జకాతి, అశ్వని కుమార్, పాల్ వాల్థాటి ఈ ఫీట్ సాధించారు. వీళ్లంతా ఈ ఘనత అందుకున్ననాటికి అన్‌క్యాప్డ్ ప్లేయర్లు కావడం విశేషం. సన్‌రైజర్స్ నిర్దేశించిన 217 భారీ ఛేదనలో బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. డొనోవన్ ఫెరీరా (69), రవీంద్ర జడేజా (40) కీలక ఇన్నింగ్స్ ఆడారు. సన్‌రైజర్స్ బౌలర్లలో ఫ్రఫుల్, హింగే చెరో 4, ఏషన్ మలింగ 2 వికెట్లు దక్కించుకున్నాడు. దీంతో ఈ సీజన్‌లో ఎదురులేకుండా దూసుకుపోతున్న రాజస్థాన్ జోరుకు బ్రేక్ పడినట్లైంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 216 స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ (91) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. హెన్రీచ్ క్లాసెన్ (40), నితీశ్ రెడ్డి (33) రాణించారు. రాజస్థాన్ బౌలర్లలో ఆర్చర్ 2, సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, రియాని పరాగ్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రాజస్థాన్ 8 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతుండగా, సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు 4 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది.

సాక్ష్యం



## మే 1 న 'పిఠాపురంలో' రిలీజ్

సీనియర్ దర్శకులు మహేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన 'పిఠాపురంలో ... అలా మొదలైంది' చిత్రం మే 1 న విడుదల కానుంది. డాక్టర్ రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, అన్నపూర్ణమ్మ, సన్నీ అఖిల్, విరాట్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా ఇందులో ప్రధాన తారాగణం. మహేష్ చంద్ర సినిమా టీం బ్యానర్ పై దుండిగళ్ళ బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్. ఎం. మురళి (గోదావరి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మించారు.
దర్శకుడు మహేష్ చంద్ర మాట్లాడుతూ "ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ కి , 2 పాటలకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా లో ప్రేమ ఉంది. సునిశిత హాస్యం ఉంది. సెంటిమెంట్ ఉంది. తండ్రీకూతుళ్ల అనుబంధం ఉంది. తప్పటడుగులు వేస్తే యువతరం ఏం కోల్పోతుందో అనే హెచ్చరిక ఉంది. మొత్తంగా అటు పెద్దలకు – ఇటు యువత కు మంచి సందేశం ఉంది. మన పక్కింట్లోనో, మన చుట్టూరా కనిపించే సహజమైన పాత్రలే ఈ సినిమాలో కనిపిస్తాయి. నిజంగా కెమెరా పెట్టి లైవ్ చేసినట్టుగా ఉంటుంది ఈ సినిమా. ఇలాంటి కాన్సెప్టులు ఎప్పుడూ ఎవర్ గ్రీన్. నాకు అప్పట్లో ' ప్రేయసి రావే ' ఎలా కెరీర్ టర్నింగ్ పాయింట్ గా నిలిచిందో, ఇప్పుడు ఈ 'పిఠాపురంలో ... అలా మొదలైంది' సినిమా నా కెరీర్ ని టర్న్ చేస్తుందని బలంగా నమ్ముతున్నాను. ప్రముఖ శిల్పి రాజ్ కుమార్ వడయార్ ఇందులో ప్రముఖ పాత్ర లో నటించారు. హాస్య బ్రహ్మ డా. బ్రహ్మానందం గారి వాయిస్ ఓవర్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ " అని తెలిపారు.



## 10 రోజుల్లో వరల్డ్ వైడ్‌గా రూ.22.60 కోట్ల కలెక్షన్స్‌ను సాధించి ఈ వేసవిలో భారీ హిట్ చిత్రంగా నిలిచిన 'రాకాస'

విడుదలైన 10 రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా రూ.22.60 కోట్ల వసూళ్లను సాధించిన 'రాకాస' సినిమా బాక్సాఫీస్ వద్ద ఇంకా తన సత్తాను చాటుతోంది. రిలీజైన రోజు నుంచి రెస్పాన్స్ వచ్చి ప్రేక్షకులు మళ్లీ మళ్లీ థియేటర్లకు వస్తున్నారు. ప్రేక్షకులు వారి కుటుంబాలతో, మరోసారి ఇతరులతో కలిసి చూసేందుకు ఆసక్తిగా థియేటర్స్‌కు వస్తున్నారు, ఇది



హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమాకు ఇంకా ప్రేక్షకుల ఆదరణ కొనసాగుతుండటం విశేషం. ఇది చూస్తుంటే ఈ సక్సెస్ జోరు మరింతగా కొనసాగుతుందనే సంకేతాలను సూచిస్తోంది. ఈ విజయానికి ప్రధాన కారణం థియేటర్లలో ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన. రాకాస సినిమాను ప్రేక్షకులు వారి కుటుంబంతో కలిసి వచ్చి వీక్షించి సరదాగా నవ్వుకుని ఆస్వాదిస్తున్నారు. ఈ రెస్పాన్స్ ప్రతి షోలో కనిపిస్తోంది. ఈ రెస్పాన్స్ కొనసాగుతుండటంతో సినిమాకు ఓ స్థిరమైన రన్ కొనమంచి స్పందన రావడం వల్ల ఈ సినిమాకు థియేటర్స్‌లో స్థిరమైన రన్ కొనసాగుతోంది. సాధారణంగా ఓ సినిమాకు రిపీటెడ్ ఆడియెన్స్ రావటం అనేది ఈరోజుల్లో అరుదుగా మారింది. అలాంటిది రాకాస సినిమాకు ఇలాంటి సినిమాకు సహజంగా పెరుగుతోన్న స్పందనను తెలియజేస్తోంది. రాకాస సినిమా అందరికీ సులభంగా అర్థమయ్యేలా వినోదాత్మక చిత్రంగా రూపొందింది. దీంతో అన్ని వయసుల వారు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా అన్నీ వర్గాల వారికి నచ్చటంతో రాకాస మూవీ బ్యాలెన్స్‌డ్‌గా మంచి ఆదరణతో చక్కటి కలెక్షన్స్‌ను సాధిస్తోంది. ఇందులో చిన్న పిల్లలకు కావల్సిన సరదా, ఊహాశక్తిని రేకెత్తించే సన్నివేశాలు ఉండటంతో వారు ఆకర్షితులవుతున్నారు. అలాగే మిగిలిన ఆడియెన్స్‌కు కావాల్సిన కామెడీ, పాత్రల ఆధారంగా నడిచే ఆసక్తికరమైన సన్నివేశాలు అన్నీ కలగలిసి ఉండటంతో ప్రేక్షకులకు ఇదొక మంచి ఎంపికగా మారుతోంది. చక్కటి అర్థవంతమైన కామెడీతో ఈ సినిమా అన్నీ వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తోంది. సంగీత్, గెటప్ శీను ట్రాక్ ప్రేక్షకులకు చాలా బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో పాటు వెన్నెల కిషోర్ కామెడీ టైమింగ్, నటనకు సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. దీంతో ప్రేక్షకులు ఈ సమ్మర్‌లో కుటుంబంతో కలిసి ఈ సినిమాను చూడటానికి ప్రాధాన్యతను ఇస్తున్నారు. రాకాస సినిమా స్థిరమైన రన్‌ను కొనసాగిస్తోన్న తరుణంలో మేకర్స్ ఏప్రిల్ 10 నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.100 ఫ్లాట్ టికెట్ ధరను ప్రవేశపెట్టారు. దీంతో సినిమా ప్రస్తుతం పొందుతున్న ప్రేక్షకుల ఆదరణ మరింత పెరిగింది. టికెట్ ధర ప్రేక్షకుల అందుబాటులోకి రావటం ఎంతో కీలకమని చెప్పొచ్చు. ముఖ్యంగా బీ, సీ సెంటర్లలోని సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఇప్పటికీ ఎక్కువ వసూళ్లను సాధిస్తున్నాయి. ఇప్పటికే సినిమాతో కనెక్ట్ అయిన కుటుంబాలు మళ్లీ మళ్లీ రావడానికి కూడా ఇది ప్రోత్సాహకంగా ఉంది. జీస్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల సినిమాను రూపొందించిన తీరు, డైరెక్టకర్ మానస శర్మ టేకింగ్ సహా ఇతర నటీనటులు, టెక్నీషియన్స్ పని తీరుని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. అన్నీ వర్గాల ప్రేక్షకులను సినిమా మెప్పిస్తూ ముందుకు సాగుతుండటంతో ఈ సినిమాను ప్రేక్షకులకు మంచి ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చే సినిమాగా అభినందిస్తున్నారు. అందరినీ మెప్పిస్తూ రాకాస సినిమా రన్ కొనసాగుతుంది. దీంతో థియేటర్స్‌కు ఆడియెన్స్ రావటానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. దీనికి తోడు డిఫరెట్ ప్రమోషనల్ స్ట్రాటజీ, మౌత్ టాక్ కూడా తోడు కావటం మంచి పరిణామం. ప్రస్తుతం ఉన్న ఈ వేగం అలాగే కొనసాగుతూ, టికెట్ ధరలు కూడా అందుబాటులోకి రావడంతో, ఈ సినిమా వేసవి కాలం మొత్తం మంచి రన్ కొనసాగించే స్థితిలో ఉంది.



## "స్పైడర్-మ్యాన్: బ్రాండ్ న్యూ డే" నుండి రెండు సరికొత్త పోస్టర్లు విడుదల

అందరి ఫేవరెట్ సూపర్ హీరో 'స్పైడర్-మ్యాన్' కొత్త సినిమా "స్పైడర్-మ్యాన్: బ్రాండ్ న్యూ డే" నుండి రెండు అద్భుతమైన పోస్టర్లను సోనీ పిక్చర్స్ 'సినిమా కాన్ 2026'లో విడుదల చేసింది. ఈ సినిమా జూలై 31, 2026న ఇంగ్లీష్, హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. సోనీ హెడ్ టామ్ రోత్‌మాన్ ఈ పోస్టర్లను ఆవిష్కరిస్తూ... "ఇలాంటి స్పైడర్-మ్యాన్ సినిమాను మేం ముందెన్నడూ తీయలేదు, ఇందులో హీరో టామ్ హాలండ్ నటన అద్భుతంగా ఉంటుంది" అని ప్రశంసించారు. అలాగే టామ్ హాలండ్ మాట్లాడుతూ... "ఇది ఇప్పటివరకు వచ్చిన స్పైడర్-మ్యాన్ చిత్రాలలో అత్యంత ఎమోషనల్, మెచ్యూర్డ్ సినిమా" అని చెప్పారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ భారీ అంచనాలను పెంచుతూ రికార్డులు సృష్టిస్తోంది. డెస్టిన్ డేనియల్ క్రెట్టన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో టామ్ హాలండ్, జెండయా, జాకబ్ బాటలన్, సాడీ సింక్, మార్క్ రఫ్ఫలో తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ఈ చిత్రాన్ని అన్ని ప్రీమియం ఫార్మాట్లలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది.

## టాక్సిస్ వాయిదా ర్యూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

## డ్రాగన్ మూవీలో ఆలియా భట్ ?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో



రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.



## అనిల్ రావిపూడి సంక్రాంతి సినిమా

### ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జి5

టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జిఇ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం. త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, సంక్రాంతి సీజన్‌లో మరోసారి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని దర్శకుడు ఎ÷–లాన్ చేస్తున్నాడు. ఫ్యామిలీ ఎంట్టంల్ల÷నర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీ, ఎమోషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోల కలయిక, హిట్ డైరెక్టర్ కాంబో, భారీ ఓటీటీ డీల్ అన్నీ కలిసి ఈ సినిమాను ఇప్పటినుంచే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. కాగా, అనీల్ రావిపూడి ఇప్పటి వరకు తెరకెక్కించిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించిన విషయం తెలిసందే.


## జురాసిక్ పార్క్ మూవీని వదులుకున్న శ్రీదేవి

హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులుకుంటారా? డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు. మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హే తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో. ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పుకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.



## రూటు మార్చిన ఎంఎస్ రాజు

ఒక్కడు', 'వర్షం', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి క్లాసిక్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించిన అగ్ర నిర్మాత, దర్శకుడు ఎమ్.ఎస్. రాజు మళ్లీ మెగాఫోన్ పడుతున్నారు. ఈసారి ఆయన ఎవరూ ఊహించని విధంగా పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ జోనర్‌తో మన ముందుకు రాబోతున్నాడు. ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో అనౌన్స్ అయిన ఈ సినిమాకు సంబంధించి బుధవారం ఏప్రిల్ 15న ఉదయం 10:20 గంటలకు టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేయబోతున్నారు మేకర్స్.




ఇటీవల విడుదలైన ప్రమోషనల్ వీడియోలో ఇద్దరు దొంగలు ఎమ్.ఎస్. రాజు ఆఫీస్‌లోకి ప్రవేశించి ఆయన పాత సినిమాల పోస్టర్లను చూస్తూ ఆనందపడటం, చివరగా కొత్త ప్రాజెక్ట్ పోస్టర్‌ను చూసి గజగజ వణికిపోవడం వంటి దృశ్యాలు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం డార్క్ ఫోర్సెస్ మరియు డెడ్లీ సీక్రెట్స్ నేపథ్యంలో సాగుతూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. టాలీవుడ్ సీనియర్ మేకర్ హారర్ జానర్‌లో చేస్తున్న ఈ ప్రయోగం ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సిందే.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380